THE ANDHRA PATRIKA MADRAS.

ఉత్తమ శైవమత గ్రంథము
పండితారాధ్యచరిత్ర
వెల రు 5-0-0లు, ప్యాకింగ్ పోస్టేజ రూ. 1-5-0.
ఆంధ్ర గ్రంథమాల
పోస్టు బాక్సు 212, మద్రాసు 1

# ఆంధ్రపత్రిక

J20616

శ్రీమద్భగవద్గీత
శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు
ఆరవ ముద్రణము
వెల రు 4-0-0 పోస్టేజి రు 0-10-0
ఆంధ్రగ్రంథమాల, మద్రాసు 1

Regd. No M. 1118 సంపుటం 38. సంచిక 217 FOUNDER · DESODHARAKA K. NAGESWARA RAO శనివారం 10-11-1951 వెల 1 అణా, హోల్ 0-1-2.

# ప్రజాప్రతినిధుల సభకు, అసెంబ్లీకి ఎన్నికల తేదీల నిర్ణయం

## ఐదు అగ్రరాజ్యాల శాంతిసంధి జరగాలని విషిన్స్కీ ప్రతిపాదన

### పశ్చిమ రాజ్య సూచనల తిరస్కృతి: సమితి సమావేశంలో ప్రసంగం

### 'అణ్వస్త్రాలపై పూర్తి నిషేధం అవసరం'

పారిస్, నవంబరు 8: "చైనాతోకలిసి అయిదుఅగ్ర రాజ్యాలు సమావేశమై శాంతిసంధి జరుపుకోవాలి. సాయుధ బలం పరిమితంచేసే నిమిత్తమై ప్రపంచదేశాలన్నీ వచ్చే జూన్ నెలలోగా ఒక సమావేశం జరపాలి," అని సోవియెట్ విదేశాంగమంత్రి ఆండ్రీ విషిన్స్కీ ఈరోజున ప్రతిపాదించారు.

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో ప్రసంగిస్తూ, పశ్చిమరాజ్యాల శాంతిసూచనలకు సమాధానంగా ఆయన పై ప్రతిపాదనలుచేశారు.

కొరియాలో శాంతినెలకొల్పడానికి సోవియట్ యూనియన్ మొదటినుంచి కృషిచేస్తున్నట్లు పునరుద్ఘాటిస్తూ విషిన్స్కీ ఇలాచెప్పారు

"కొరియాలో పోరాటం వెంటనే నిలుపుచేయాలి. పోరాటం నిలుపుచేసిన పదిరోజులలో సమితి బలాలు 38 వ అక్షాంశరేఖ దిగువకు, కమ్యూనిస్టు సైన్యాలు 38 వ అక్షాంశరేఖ ఎగువకు ఉపసంహరింపబడాలి. ఆ తరువాత మూడు కూటములు దాటకుండా విదేశాల సైన్యాలు, స్వచ్ఛందసైనికులు కూడా కొరియానుండి వైదొలగాలి.

"సాయుధబలాలు, ఆయుధాలు పాధ్యమైనంత ఎక్కువగా తగ్గించడానికి, అటమిక్ ఆయుధాల ఉత్పత్తి సంపూర్ణంగా నిషేధించి అంతర్జాతీయ పర్యవేక్షణ నెలకొల్పడానికి సమితి సభ్యదేశాలు, ఇతరదేశాలుకూడా 1952 జూన్ 1 వ తేదీ మించకుండా సమావేశం జరపాలి."

"క్రమంగా ఆయుధాలు, సాయుధబలాలు తగ్గించడానికి పశ్చిమరాజ్యాలు చేసిన ప్రతిపాదనలు అర్థంలేనివి. నిరర్థకమైనవికూడా" అని ఆయన విమర్శించారు.

విషిన్స్కీ ఇంకాయిలాచెప్పారు: "అట్లాంటిక్ సంధిలో చేరడము, ఇతర దేశాలలో అమెరికన్ సైనికస్థావరాలు నెలకొల్పడము కూడా సమితిప్రణాళికకు విరుద్ధమని జనరల్ అసెంబ్లీ ప్రకటించవలసి వున్నది. బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు దేశాల సాయుధ బలాలు సోవియెట్ బలాలకు రెండు రెట్లుపైగా ఉన్నవి. నిరాయుధీకరణ సమావేశంతో పాటుగా అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్, రష్యా, చైనాలు కూడా సమావేశమై శాంతిరీతి సమష్టిగా కృషిచేయడానికిగాను ఒక సంధిజరుపుకోవాలి. తతిమ్మాదేశాలన్నీ ఆ సంధిని పాటిస్తూ, తదనుగుణంగా కృషిచేయవలసి వుంటుంది. ఎట్టిపరతులు లేకుండా అన్నిరకాల అటమిక్ ఆయుధాల ఉత్పత్తినిని నిషేధిస్తూ, ఇంతవరకు తయారై ఉన్నవాటని ధ్వంసం చేయాలి. అటమిక్ ఆయుధాలను నిషేధించి అంతర్జాతీయ పర్యవేక్షణ నెలకొల్పి పరమాణుశక్తిని నిర్మాణ కార్యక్రమాలకు వినియోగించాలని రష్యా కోరుతున్నది. సుస్థిరశాంతి భద్రతల స్థాపనకు జనరల్ అసెంబ్లీ కృషిచేసేటట్లు చేయడానికి సోవియట్ యూనియన్ తోడ్పడుతుంది" అమెరికా, అమెరికన్ నాయకత్వం క్రింద ఉన్న దేశాలదురాక్రమణ విధానం ఎలితింగా అంతర్జాతీయ పరిస్థితి విషమించింది ఆయుధోత్పత్తి కార్యక్రమాల కారణంగా ప్రపంచ ఆర్థిక వ్యవస్థ దెబ్బతిన్నది. సోవియెట్ యూనియన్ చైనా, ఇతర ప్రజాస్వామ్య దేశాలపైనా విధించిన ఆర్థిక ఆంక్షలవల్ల అమెరికాకే నష్టం సంభవించినది.

ఈవిడాది ప్రథమ అర్థభాగంలో కాంగ్రెసుకు సమర్పించిన నివేదికలో, ద్రవ్యోల్బణంవల్ల ప్రజావసర వస్తువుల ధరలు పెరిగినట్లు అధ్యక్షుడు ట్రూమన్ కూడా అంగీకరించారు పునరాయుధధారణ కార్యక్రమాలవల్ల వివిధ దేశాలలో ప్రజాజీవనప్రమాణం తగ్గినదని నిడీన్ ఎచిసన్ అంగీకరించారు. అయినా పునరాయుధధారణ కార్యక్రమం కొనసాగించడానికే అమెరికా కృతనిశ్చయమై ఉన్నది. ఈవిధానం ముఖ్యంగా బ్రిటన్, ఫ్రాన్సు దేశాలకు తీరని ఆర్థిక సంబంధమైన చిక్కులు తెచ్చిపెట్టినది.

2-వ పేజీ చూడుడు

### వలసరాజ్యాల్లో జరిగిన సంస్కరణలు రద్దుకావు

#### కన్సర్వేటివ్ వలస శాఖా మంత్రి హోమీ

లండన్ నవంబర్ 7: లేబర్ ప్రభుత్వం రోజులలో బ్రిటిషు వలసదేశాల్లో ప్రవేశపెట్టబడిన రాజ్యాంగ సంస్కరణలను కన్సర్వేటివ్ ప్రభుత్వం రద్దు చేయదని కొత్తవలస మంత్రి ఆలివర్ లిటిల్టన్ నేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ ప్రకటించారు.

"ఆ విషయమై ఇంతవరకూ జరిగిన సంస్కరణలూ, చేయబడిన వాగ్దానాలూ యథావిధిగా ఇక ముందు కూడా పాటించబడుతవి" అని ఆయన అన్నారు.

## స్టర్లింగ్ ప్రాంతలావాదేవీలపై కఠినమయిన విధినియమాలు

### అవసరమని బ్రిటిష్ ఖజానామంత్రికి మాజీమంత్రి గేట్ స్కెల్ సమాధానం

లండన్ నవంబర్ 8: వివిధ దేశాల్లోనూ, ముఖ్యంగా స్టర్లింగ్ ప్రాంతంలోనూ ద్రవ్యాన్ని తగ్గించే విషయమై కఠినమయిన కంట్రోళ్లను ప్రవేశపెట్టే విషయమై పరిశీలించ వలసిందని లేబర్ ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా పనిచేసిన హ్యూగేట్ స్కెల్ నూతన ఖజానా మంత్రి బటర్‌కు నిన్న సూచించారు. బ్రిటన్ ఆర్థిక పరిస్థితిని వివరిస్తూ బట్లర్ నిన్న కామన్సు సభలో చేసిన ప్రసంగానికి జవాబిస్తూ గేట్ స్కెల్ ఈ సూచన చేశారు.

త్వరలోనే లండన్‌లో జరగబోతున్న కామన్వెల్తు ఆర్థిక మంత్రుల సమావేశంలో ఈ విషయమై రౌండ్ టేబుల్ సంప్రదింపులను జరిపించవలసిందని గేట్ స్కెల్ సలహా ఇచ్చారు.

"అకస్మాత్తుగా పెట్టుబడి నిధులు తర్లింపులేకుండా చేయటానికీ, కేంద్ర రిజర్వు నిధులకు బరాతముల తాకిడి తగలకుండా చేయటానికీ ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయవలసి ఉన్నది. డాలర్లను పౌండ్ (స్టర్లింగ్) లోకి మార్చుకొనటానికి ఇచ్చిన 6 నెలల గడువు చాలా ఎక్కువేనని చెప్పాలి. దానిని తగ్గించవచ్చును.

స్టర్లింగు ప్రాంతదేశాలు డాలర్ ప్రాంతంనుంచే కాక, యూరప్ నుంచి కూడా దిగుమతులను తగ్గించుకొనటానికి కృషి చేయాలి. 1949 లో వలె ఇప్పుడుకూడా కామన్వెల్తు దేశాలన్నీ తోడ్పడగలవని ఆశిస్తున్నాను. ప్రభుత్వం దిగుమతుల తగ్గింపుకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తూ, ఎగుమతుల పెరుగుదలను ఇవ్వకపోవటం ఆశ్చర్యంగా ఉన్నది ఎగుమతి దిగుమతుల నేడాను భర్తీ చేసే నిమిత్తం తీక్షణ తీవ్ర చర్య తీసుకోవాలి.

అయితే ఇనుము, ఉక్కు పరిశ్రమల జాతీయకరణాన్ని రద్దుచేస్తూ ఇప్పుడు ఓటులను ప్రతిపాదిస్తే పరిశ్రమలో అశాంతి ఏర్పడుతుంది. ఉత్పత్తి ప్రగతి పథమయిన ఈసమయంలో అది హానికరం అని గేట్ స్కెల్ అన్నారు.

వామపక్ష లేబర్ నాయకుడూ, మాజీవాణిజ్యమంత్రి అయిన హెరాల్డ్ విల్సన్ మాట్లాడుతూ, ఆగ్నేయాసియా దేశాలకు సహాయపడే నిమిత్తం తయారయిన కొలంబో పథకం బ్రిటన్ యంత్రసామగ్రులను సప్లయి చేయకలదో లేదో అన్న అనుమానంతో ఊగులాడుతున్నదనీ, ఆపథకం భగ్నమయితే ఆసియాలో శాంతి, సంపదలకు పెద్ద దెబ్బేనని హెచ్చరించారు. బ్రిటన్ యంత్రసామగ్రులను సప్లయి చేయలేక పోతున్నదంటే దానికి కారణం ఆయుధోత్పత్తేనని ఆయన విమర్శించారు

బ్రిటిష్ ఆర్థిక రంగంలోలావాదేవీల పరిమాణాన్నీ, విలువనూ ఇకనుంచీ ఇంగ్లండ్ బ్యాంకే అదుపుచేస్తుంది.

## కేంద్రరాష్ట్రప్రభుత్వప్రకటనలు

### నామినేషన్లకు ఈనెల 21: ఉపసంహరణకు డిసెంబరు 1-వ తేదీలవరకూ గడువు

న్యూఢిల్లీ, నవంబరు 9: చెన్నరాష్ట్రంలో పార్లమెంటు ఎన్నికల సందర్భంలో నామినేషన్లు దాఖలుచేయడానికి ఆఖరుతేది నవంబరు 21 అని, నామినేషన్ల పరిశీలనకు నవంబరు 28 వ తేది అని, నామినేషన్లు ఉపసంహరించుకొనడానికి డిసెంబరు 1 అనీ భారతప్రభుత్వం నిర్ణయించినది.

రాష్ట్రంలోని 62 పార్లమెంటరీ నియోజకవర్గాలలో పోలింగు జరిగే తేదులను కూడా ప్రభుత్వం నిర్ణయించినది. అవి జనవరి 2, 5, 8, 9, 11, 12, 16, 21, 25 తేదులు. 1952 ఫిబ్రవరి 11 వ తేదీగా చెన్నరాష్ట్రం నుండి పార్లమెంటుకు ప్రతినిధులను ఎన్నుకొనమని నియోజకవర్గాలను ఆదేశిస్తూ ఇండియా అధ్యక్షుడు క్రిందటి బుధవారంనాడు ఒక వుత్తర్వు జారీ చేశారు.

అసెంబ్లీ నియోజకవర్గాలలో నామినేషనులు దాఖలుచేయడానికి, వాటి పరిశీలనకు, ఉపసంహరణకు, పోలింగుకు తేదులు నిర్ణయిస్తూ మదరాసు ప్రభుత్వం కూడా ఈరోజున ఒక ప్రకటన చేసింది.

పార్లమెంటు ప్రతినిధులసభ నియోజకవర్గాలలో పోలింగు జరిగే తేదులు ఇవి —జనవరి 2, 1952-రాజమండ్రి, ఒంగోలు, బళ్లారి, ఏలూరు, కడలూరు, మధుర, దక్షిణకనరా (ఉత్తరం), పొన్నాని.

జనవరి 5, 1952-నరసారావుపేట, నెల్లూరు, కర్నూలు, పందివాన్, తిండివనం, శ్రీవిల్లిపుత్తూరు.

జనవరి 8, 1952- విశాఖపటణము, గుంటూరు, చెంగల్పట్టు, కాంచీపురం కృష్ణగిరి, కోయంబుత్తూరు, అరుప్పుకోట, రామనాథపురం, దక్షిణకనరా (దక్షిణ), మూలప్పురం.

జనవరి 9, 1952- అనంతపురం, మయూరం.

జనవరి 11, 1952- తెనాలి, తిరునల్వేలి, ధర్మపురి.

జనవరి 12, 1952- విజయనగరం, కాకినాడ, పెనుగొండ, పొల్లాచి, తంజావూరు, శ్రీవైకుంఠం, దిండిగల్లు, కోజికోడ్.

జనవరి 16, 1952- శ్రీకాకుళం, గుడివాడ, విజయవాడ, నంద్యాల, మద్రాసు, సేలం, తిరుప్పూరు, పుదుకోట్ట. కుంభకోణం, తిరునల్వేలి, పెరియాకులం, తెల్లిసేరి.

జనవరి 21, 1952- పార్వతీపురం, ఏలూరు, కడప, తిరుపతి, తిరుచెంగోడ్, తిరుచిరాపల్లి, శంకరనయ

(2-వ పేజీ చూడుడు)

### నెహ్రూకు 5 లక్షల రూపాయల నిధి

—(o)—

#### హైదరాబాద్ ప్రముఖుల నిర్ణయం

హైదరాబాదు, నవంబరు 8: డిసెంబరునెల మొదటివారంలో ఇక్కడికి వచ్చినప్పుడు కాంగ్రెసు అధ్యక్షుడు పండిత నెహ్రూకు 5 లక్షల రూ. ల నిధిని సమర్పించడానికి నేడిక్కడ జరిగిన ఒక సభలో నిర్ణయించబడింది. ఈ సభకు కాంగ్రెసువాదులు, కాంగ్రెసు అభిమానులు (వర్తకులు, పారిశ్రామికులు, వక్కీలు, విద్యార్థులు వగైరా సహా) చాలా మంది హాజరైనారు. విద్యామంత్రి బూర్గుల రామకృష్ణరావుగారు అధ్యక్షత వహించారు ఎన్నికల ప్రచార కార్యక్రమానికై యీ నిధి మొత్తం ఉద్దేశింపబడింది. ఈ మొత్తాన్ని సేకరించడానికి నలుగురు కాంగ్రెసు మంత్రులతో సహా నూరు మందితో ఒక సంఘంకూడా ఏర్పాటుచేయబడింది.

## 'అస్త్రసన్యాసపథకంపై వెంటనే చర్చ జరగాలి'

### అమెరికా విదేశాంగమంత్రి అచిసన్ అభ్యర్థన

పారిస్, నవంబరు 8 - పాశ్చాత్య రాజ్యాల అస్త్రసన్యాసపథకాన్ని ఐక్యరాజ్య సమితి జరూరుగా చర్చకు తీసుకోవాలని అమెరికా విదేశాంగ మంత్రి డీన్ అచిసన్ ఈవేళ విజ్ఞప్తి చేశాడు.

క్రిందటిరాత్రిఅధ్యక్షుడు ట్రూమన్ తన రేడియో ప్రసంగంలో పేర్కొన్న అంశాలనే అచిసన్ సంగ్రహంగా పునర్నిర్వచించాడు.

ప్రతిదేశమూ తన సాయుధ సైన్యంలోని ఆయుధశాఖల సంఖ్యాబలాన్ని తరచవారీగా కొన్ని అంచెలమీద వల్లడించాలి; ఇదివిధంగా తనవద్ద ఉన్న అణ్వస్త్రాలు మొదలైన ఆయుధ సామగ్రియొక్క పరిమాణాన్ని కూడా రకాలవారీగా దఫాలమీద వల్లడించాలి

ఈ బైట పెట్టిన లెక్కల నిజానిజాలు తేల్చడానికీ, ఏదేశమూ నిర్ణీతమైన పరిమితిని మీరి ఆయుధోత్పత్తి చెయ్యకుండా చూడడానికీ, ఆయా దేశాలలో నిరంతరంగా అంతర్జాతీయ పర్యవేక్షణ ఏర్పాటు చెయ్యాలి.

ఏ దేశం ఎంతసైన్యం వుంచుకోవచ్చును, ఎంత ఆయుధసామగ్రిని నిర్మించుకోవచ్చును, అన్నది ఆయా దేశాల జనసంఖ్యనుబట్టి నిర్ణయించాలి; అవగా జనాభా ఎక్కువగాగలదేశం ఎక్కువ సైన్యాన్ని ఎక్కువ ఆయుధ సామగ్రినీ, జనాభా తక్కువగా నున్న దేశం తక్కువ సైన్యాన్నీ తక్కువ ఆయుధ సామగ్రినీ వుంచుకోవాలి. అయితే జనాభా ఎంత ఎక్కువగానున్న, సాయుధ సైన్యాల బలమూ ఆయుధ సంపదా ఒక గరిష్ఠ పరిమాణాన్ని దాటి పోకూడదు.

ఈ పైజెప్పిన అవధులకూ, పరతులకూ లోబడి ఆయా దేశాలు తమమిలిటరీ కార్యక్రమాల నిర్వహణకు సంబంధించి పరస్పర ఒడంబడికలు చేసుకోవచ్చును.

ఈ పథకానికి ప్రపంచంలోని ఏ నాలుగైదు రాజ్యాలో అంగీకరిస్తేచాలదు; ఒకమందిరి సైనికబలంవున్న ప్రతిరాజ్యానికీ, వీలైతే, సమస్త ప్రపంచదేశాలకూ దీనిని అన్వయింపచెయ్యాలి. అని అచిసన్ విజ్ఞప్తి చేశాడు.

అచిసన్ ప్రసంగించడానికి ముందు సోవియెట్ విదేశాంగ మంత్రి ఆండ్రీ విషిన్స్కీ, సోవియెట్ ప్రతినిధివర్గ నాయకుడు జాకోబ్ మాలిక్ పశ్చిమ రాజ్యాల ప్రతిపాదనలపై కూలంకషంగా చర్చించారు. అచిసన్ ప్రసంగం తరువాత అసెంబ్లీ సమావేశానికి రేపటివరకు వాయిదా వేశారు. నేటి సమావేశం ప్రారంభంకాగానే బెజెల్ ప్రతినిధి ప్రసంగిస్తూ, ప్రాంతీయ రక్షణ వ్యవస్థల నిర్మాణాన్ని ప్రశంసించారు. కొన్ని లాటిన్ అమెరికా రాజ్యాలు ఇంకా అట్టి వ్యవస్థలలో చేరక పోవడం శోచనీయమని కూడా ఆయన అన్నారు.

నెదర్లాండ్సు విదేశాంగ మంత్రి డాక్టర్ స్టిక్కర్ ఇలా చెప్పారు.- "ఎక్కువది, కొరియాలకు మధ్యబ్రహ్మాండమైన సాయుధబలాలు కలిగిన కమ్యూనిస్టు రాజ్యాల కూటం ఉన్నకారణం చేతనే నెదర్లాండ్సు తన బడ్జెట్‌లో మూడవ వంతు ఆయుధాల ఉత్పత్తికి కేటాయించవలసి వచ్చినది. జర్మనీ సమస్యను సంతృప్తికరంగా పరిష్కరిస్తే వివిధ అగ్రరాజ్యాలు తమలో తాము పోట్లాడు కొనకుండా ప్రపంచంలో ఉండడం సాధ్యంకాగలదు. ఆ సమస్య పరిష్కారానికి జనరల్ అసెంబ్లీ తోడ్పడవలసి ఉన్నది.

### సర్దార్ పణిక్కర్

బొంబాయి నవంబరు 8: కెనింగు భారతి రాయబారిగా వ్యవహరిస్తున్న సర్దార్ కె. ఎమ్. పణిక్కర్ సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో పాల్గొనడానికై ఈ రోజున ఇక్కడి నుంచి విమానంలో పారిస్‌కు బయలుదేరారు.

అంతర్జాతీయ కార్మిక సమాఖ్య ఆసియా సలహా సంఘ సమావేశంలో పాల్గొనే నిమిత్తం యజమానుల ప్రతినిధి శ్రీ నావకతాతా కూడా అదే విమానంలో జినీవాకు బయలు దేరారు.

## కాశ్మీర్ సమస్యపై మధ్యవర్తి గ్రాహంకు తిరిగిగడువు?

### మండలిలో బ్రిటన్ అమెరికాలు చేసే సూచన

న్యూయార్కు, నవంబరు 8: డా॥ గ్రాహం నివేదికను గూర్చి చర్చించడానికి భద్రతామండలి పారిస్‌లో శనివారం నాడు సమావేశం అవుతుంది. కాశ్మీర్ సమస్యను పరిష్కరించడానికి మళ్లీ యింకోసారి ప్రయత్నం చెయ్యాలనీ, ఐక్యరాజ్య సమితి మధ్యవర్తికి ఈ ప్రయత్నం నిమిత్తం మరో 6 వారాల గడువు ఇవ్వాలనీ, డా॥ గ్రాహం తన నివేదికలో సూచించివున్నాడు; డా॥ గ్రాహంకు ఆయన సూచించిన 6 వారాల గడువూ ఇచ్చి, రాజీ ప్రయత్నం కొనసాగించవలసిందిగా కోరుతూ బ్రిటన్ అమెరికాలు మండలి సమావేశంలో సంయుక్తంగా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించ గలవని తెలుస్తున్నది. ఇండియా పాకిస్తాన్ పరస్పర సంబంధాలు బాగుపడాలంటే, ముందు ఆ దేశాలు పరస్పర యుద్ధప్రచారాన్ని విరమించాలనీ, ఏ పక్షంగానీ కాశ్మీర్‌కు అదనపు సైన్యాలనుపంపకూడదనీ. డా॥ గ్రాహం తన నివేదికలో ఒక సూచన చేశాడు.

బ్రిటన్ అమెరికాలు, డా॥ గ్రాహం నివేదికను మొత్తంగా ఆమోదిస్తూ, ఈ సూచననుకూడా తమ తీర్మానంలో పొందుపరచగలవని తెలుస్తున్నది.

డా॥ గ్రాహం ను, మధ్యవర్తిగా నియమిస్తూ భద్రతామండలి చేసిన తీర్మానాన్ని పాకిస్తాన్ ఇదివరలో ఎల్లాగూ ఆమోదించివున్నది గనుకనూ, డా॥ గ్రాహం నిఘార్సులపట్ల భారతప్రభుత్వంకూడా వ్యతిముఖ్యం కనపరచలేదు కాబట్టేనీ, పారిస్‌లో కాశ్మీర్ సమస్యా పరిష్కారానికి రాయబారాలను పునః ప్రారంభించడం ఏమంతి కష్టమైన పని కాదనికూడా విషయజ్ఞులు భావిస్తున్నారు

### రావల్పిండికి పాక్ ప్రధాని ప్రయాణం

కరాచీ, నవంబరు 7: ఆజాద్ కాశ్మీర్ ప్రభుత్వ వ్యవహారాలను పర్యవేక్షించడానికి నవంబరు 20 వ తేదీన తాను రావల్పిండి వెళ్ళదలచినట్లుగా పాకిస్తాన్ ప్రధాని ఖ్వాజానజిముద్దీన్ ఈవేళ ప్రకటించాడు.

### బ్రిటిష్ ఉపఎన్నికలో లేబర్ గెలుపు

బార్న్‌స్లే, నవంబర్ 8: నేడు బార్న్‌స్లే నియోజక స్థానానికి (కామన్స్ సభకు) జరిగిన ఉపఎన్నికలో లేబర్ ప్రతినిధి షాఫీల్డ్ 28, 227 వోట్ల మెజారిటితో గెలిచారు. కిందటి సెల లేబర్ అభ్యర్థి మరణించటం వల్ల ఉపఎన్నిక అవసరమయింది.

ప్రస్తుతం పార్లమెంటులో పార్టీల బలాలు కన్సర్వేటివ్ 321, లేబర్ 295, లిబరల్ 6. ఇతరులు ముగ్గురు.

### ఇరాక్ - బ్రిటన్ సంబంధాలు

బాగ్దాద్, నవంబరు 8 ఇరాక్ ప్రధాని నూరిస్ సయ్యద్ పాషా నేను విమానంలో ప్యారిస్‌కు బయలుదేరి వెళ్లారు అక్కడినుంచి ఆయన లండన్ వెళ్ళి ఆంగ్లో - ఇరాక్ సంబంధాల విషయమై బ్రిటిష్ విదేశాంగ మంత్రి ఈడెన్‌తో చర్చలు జరుపుతారని విశ్వసనీయ వర్గాలద్వారా తెలుస్తున్నది. ఇరాక్ జాతీయాశయాల దృష్ట్యా, ఉభయదేశాల క్షేమలాభాల దృష్ట్యా, ఉభయదేశాల భవిష్యత్ మైత్రిల్ దృష్ట్యా ఇరాక్ బ్రిటిష్ సంబంధాలు మార్చబడుతవని ప్రధాని వాగ్దానం చేసినట్లు ఈ వర్గాలవారు చెప్పుతున్నారు.

ప్యారిస్‌లో సయ్యద్ పాషా ఇతర అరబ్బీదేశ ప్రతినిధులను కలిసికొని, మధ్యప్రాచ్య సమస్యా రక్షణ పథకం విషయమై వాళ్లు పాశ్చాత్య రాజ్యాల వారు చేసిన సూచనలపై వారితైఖరిని గూర్చి చర్చిస్తారు.

1 వ అనుసూచి.
[ 2 వ విధి (1) (a) ]
1 వ నమూనా.
నోటీసు నమూనా.
(8 వ విధి.)

మద్రాసు విధాన సభయొక్క నంద్యాల నియోజకవర్గానికి (ఎస్సీ) 11-2-52 తేదీన లేక తేదీలకుగాను ఒక సభ్యుని ఎన్నుకొనవలసినదిగా కోరబడి యుండుటవలనను సదరు నియోజక క్షేత్రమునకు రిటర్నింగు ఆఫీసరగు నేను ఈ క్రింది పబ్లిక్ నోటీసును ఇందుమూలముగా ఈయదలచితిని :

పబ్లిక్ నోటీసు

(I) ఎన్నుకొనవలసిన వ్యక్తి సంఖ్య * ఒకటి.

(II) నామనిర్దేశ పత్రములను ఈ క్రింద సంతకముచేసి యుండు వారికి నంద్యాల వద్దనుండు వారి ఆఫీసులో లేక వాటిని అందుకొనుటకు వారికి అనివార్యముగా విలులేనియెడల ఆసిస్టెంటు రిటర్నింగు ఆఫీసరుకు నంద్యాల వద్ద అందజేయవచ్చును. వాటిని 21-11-1951 (తేదీన) లేక తేదికి ముందు ఉదయము 11 గంటలు మొదలు సాయంత్రము 3 గంటలలోపల సమర్పించవలెను.

(III) నామనిర్దేశ పత్ర నమూనాలు పైన చెప్పబడిన వ్యక్తుల ఆఫీసులలో 9-11-51 (తేది) నుండి 21-11-51 (తేది) వరకు ఉదయం 11 (గంటలు) మొదలు సాయంత్రం 3 (గంటల)వరకు పుచ్చుకొనవచ్చును.

(IV) నామనిర్దేశ పత్రములు నంద్యాల సబ్ కలెక్టరువారి ఆఫీసు (స్థలము)లో 28-11-1951(తేది)న ఉదయము 11(గంటల) కుపరిశీలింపబడును.

†(V) ఎన్నికలో పోటీ జరిగినయెడల పోలు 16-1-1952 తేదిన ఉదయం 7 గంటలు మొదలు 12 గంటలవరకును మధ్యాహ్నం 1 గంట నుండి 5 గంటల వరకును జరుగును.

ఎస్. కృష్ణస్వామి,
తేది 7-11-51 రిటర్నింగు ఆఫీసరు.
నంద్యాల.

* అనుసూచిత జాతులకు గాని, అనుసూచిత జనజాతులకుగాని, ఆసాములోని స్వాయత్త జిల్లాకు గాని ప్రత్యేకించి యుంచని స్థానమును లేక స్థానములలో దేనినైనను భర్తీచేయుటకు చెందిన ఎన్నిక విషయములో దీనిని వదలివేయవలెను. షిలాంగు కన్జోనుమెంటు మరియుమునిసిప్యాలిటీ చేరియుండు నిర్వాచన క్షేత్రములోని ఎన్నిక ఇందు చేరియుండదును.

† పోస్టల్ బ్యాలటు ద్వారా మాత్రము ఓట్లు రికార్డుచేయు ఎన్నిక సందర్భములో దీనిని వదలివేయవలెను.

1 వ అనుసూచి
[ 2 వ విధి (1) (a). ]
1 వ నమూనా.
నోటీసు నమూనా.
(8 వ విధి.)

మద్రాసు విధాన సభయొక్క కోయిలకుంట్ల నిర్వాచన క్షేత్రము 11-2-1952 తేదీన లేక తేదీలందు ఒక సభ్యుని ఎన్నుకొనవలసినదిగా కోరబడి యుండుటవలనను సదరు నిర్వాచన క్షేత్రమునకు రిటర్నింగు ఆఫీసరునైన శ్రీ ఎస్. కృష్ణస్వామి I. A. S. నేను ఈక్రింది పబ్లిక్ నోటీసును ఇందుమూలముగా ఈయదలచితిని:

పబ్లిక్ నోటీసు

(I) ఎన్నుకొనవలసిన వ్యక్తి సంఖ్య * ఒకటి

(II) నామనిర్దేశ పత్రములను ఈ క్రింద సంతకముచేసి యుండువారికి నంద్యాల వద్దనుండు వారి ఆఫీసులో లేక వాటిని అందుకొనుటకు వారికి అనివార్యముగా విలులేనియెడల ఆసిస్టెంటు రిటర్నింగు ఆఫీసరుకు నంద్యాల వద్ద అందజేయవచ్చును. వాటిని 21-11-1951 (తేదీన) లేక తేదికి ముందు ఉదయము 11 గంటలు మొదలు సాయంత్రము 3 గంటలలోపల సమర్పించవలెను.

(III) నామనిర్దేశ పత్ర నమూనాలు పైన చెప్పబడిన వ్యక్తుల ఆఫీసులలో 9-11-51 (తేది) నుండి 21-11-51 (తేది) వరకు ఉదయం 11 (గంటలు) మొదలు సాయంత్రం 3 (గంటల)వరకు పుచ్చుకొనవచ్చును.

(IV) నామనిర్దేశ పత్రములు నంద్యాల సబ్ కలెక్టరువారి ఆఫీసు (స్థలము)లో 28-11-1951(తేది)న ఉదయము 11(గంటల)కు పరిశీలింపబడును.

†(V) ఎన్నికలో పోటీ జరిగినయెడల పోలు 16-1-1952 తేదిన ఉదయం 7 గంటలు మొదలు 12 గంటలవరకును మధ్యాహ్నం 1 గంట నుండి 5 గంటల వరకు జరుగును

ఎస్. కృష్ణస్వామి,
తేది 7-11-51 రిటర్నింగు ఆఫీసరు.
నంద్యాల.

* అనుసూచిత జాతులకు గాని అనుసూచిత జనజాతులకుగాని, ఆసాములోని స్వాయత్త జిల్లాకు గాని ప్రత్యేకించి యుంచని స్థానమును లేక స్థానములలో దేనినైనను భర్తీచేయుటకు చెందిన ఎన్నిక విషయములో దీనిని వదలివేయవలెను. షిలాంగు కన్జోనుమెంటు మరియుమునిసిప్యాలిటీ చేరియుండు నిర్వాచన క్షేత్రములోని ఎన్నిక ఇందు చేరియుండదును.

† పోస్టల్ బ్యాలటు ద్వారా మాత్రము ఓట్లు రికార్డుచేయు ఎన్నిక సందర్భములో దీనిని వదలివేయవలెను.

## గంటల పంచాంగం

ఖర సం॥ కార్తిక శు॥ ద్వాదశి
1951 సం॥ నవంబరు 10 శనివారం
శ॥ ద్వాదశి రా 8-10 ఉ॥ ఘా॥ సా॥ 5-19 వర్జ్యం తె 5-36 ల.
శు॥ త్రయోదశి నవంబరు 11 ఆదివారం
అ॥ త్రయోదశి రా 8-12 తేవ సా 5-55 వర్జ్యం ఉ 7-16 కు.

ఆంధ్రపత్రిక
ఒకదంయవి యొవరించిన పరివం యుత్రియము తన మవంజున కిగు దా నొరులకు నవిసేయుకువికి వరాయణము పరమదర్మపథములు కెల్లన్ (మహాభారతము)
ఖర సం॥ కార్తిక శు॥ ద్వాదశి
శనివారం

## కాంగ్రెస్ పైఅలక

ఆంధ్రరాష్ట్రానికి తగినంతే కృషిచేయుచున్న కాంగ్రెసు క్రమశిక్షణచర్య అడ్డు వస్తున్నదని భావించి అయ్యదేవర కాళేశ్వరరావుగారు కాంగ్రెసునుండి వైదొలగి, రాష్ట్రసంపాదనకు కృషిచేసేందుకు 'ఆంధ్రా ఫ్రంటు' అని ఒక ప్రత్యేక పార్టిని ఏర్పాటు చేసారు తమ ఈ నిర్ణయాన్ని వెల్లడిస్తూ కాళేశ్వరరావుగారు చేసిన ప్రకటనను పరిశీలించితే వీరి కొత్త 'ఫ్రంటుకు' ఆంధ్ర రాష్ట్ర సంపాదన కృషిమించి వేరే కార్యక్రమం ఏమీఉన్నట్లు కనిపించదు.

దాదాపు మూడు దశాబ్దాలు కాంగ్రెస్ అధ్వర్యాన ప్రజాసేవచేస్తూ, కాంగ్రెస్ ఆచ్ఛాదన క్రింద తమ జీవితం అంతం కావాలనే తమ ప్రగాఢ వాంఛను తెలిపిన మూడు మాసాలకే శ్రీ కాళేశ్వరరావుగారు తమ కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా ఇవ్వడం కొంత విపరీతంగానే కన్పిస్తున్నది. జూన్ మాసంలో ఏలూరు ప్రెస్ పనివారల సంఘ వార్షిక సభను ప్రారంభిస్తూ కార్మికులు కాంగ్రెస్‌లోనే వుండి వారి ఆశయాలను సాధించుకోవాలని ఉద్బోధించిన కాళేశ్వరరావుగారు ఇంతలోనే తమ ఆశయ సాధనకు కాంగ్రెస్‌సంస్థే ప్రబల అంతరాయమైందని అభిప్రాయ పడతారని ఎవరూ అనుకోలేదు. కొంతకాలంగా కాళేశ్వరరావుగారికి పరిణామైన నాయకత్వాన్ని ఎన్నుకోవడంలో అనేక ఇబ్బందులు కలిగినమాట వాస్తవమే. కాని తమ నాయకులు కాంగ్రెస్‌ను వదలి వెళ్లినందుకు విచారించి వారిని అనుసరించ నిరాకరించి తుదకు వారి అడుగు జాడల్లో కాక పోయినా వారి విధానాలనే అవలంబించడానికి కాళేశ్వరరావుగారు తీర్మానించుకొనుట వారి అపూర్వ రాష్ట్రరాజకీయ వ్యవహారానుభవమునకు ఎంత మాత్రమూ తగనట్లు లేదు

కాళేశ్వరరావుగారు కాంగ్రెసునుండి రాజీనామా ఇచ్చి ప్రత్యేకం ఒక ఫ్రంటును స్థాపించి ఆ ఫ్రంటు తరఫున పచ్చే ఎన్నికల్లో పాల్గొంటే గాని ఆంధ్రరాష్ట్రం రాగనిమము అంగీకరించలేము రాష్ట్ర సంపాదనకు కృషిచేయడానికి కాంగ్రెసు శిక్షణ, నిబంధనలు ప్రతిబంధకములనే వారి అభిప్రాయంతో కూడా మేము ఏకీభవించలేకున్నాం వారు కాంగ్రెసులో ఉంటూనే "రాష్ట్రసంపాదనకు సత్యాగ్రహం వినా మార్గం లేద"ని స్వాటు పిలారాంకు స్పష్టంగా చెప్పినప్పటికీ కాంగ్రెసు వారిపై ఎట్టి శిక్షణచర్య తీసుకోలేదు. పైగా వారిని జస్టిస్ పార్టీ నియోజకవర్గంనుంచి రాష్ట్ర అసెంబ్లీకి అభ్యర్థిగా కేంద్ర ఎన్నికలసంఘం ఎన్నుకున్నది. ఈ అభ్యర్థుల ఎన్నికవిషయంలో శ్రీ కాళేశ్వరరావుగారు తమ అభిప్రాయాలను మార్చుకుంటూ కేంద్ర ఎన్నికల సంఘాన్ని కూడా ఆ ప్రకారం మార్చుకోవలసిందని కోరుతూ వచ్చారు వారావిధంగా ఒకవ్యక్తి పంచలాభిప్రాయాల ప్రకారం తమ నిర్ణయాలను మార్చుకోనందువల్లనే శ్రీ కాళేశ్వరరావుగారు కాంగ్రెసునుంచి రాజీనామా ఇవ్వడం జరిగిందా అనే అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు

విశాఖపట్నం పార్లమెంటు నియోజకవర్గానికి కేంద్ర ఎన్నికల సంఘంచే కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికైన శ్రీ వి. వి. గిరిగారుకూడా ఇంచుమించు ఇదే ధోరణిలో వ్యవహరించారు గిరిగారు తమకై తామే ముందు విశాఖపట్నం నియోజకవర్గాన్ని ఏరుకున్నారు. అందుకు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం ఆమోదించింది. కాని విశాఖపట్నం జిల్లాలో మలేరియా ప్రాంతం కొంత వుందనీ, అక్కడ తాను పర్యటన చేయడం క్షేమంకాదని తమవైద్యులు సలహా ఇచ్చారనీ, కాబట్టి తమకు వేరొక నియోజకవర్గాన్ని ఇప్పించవలసిందని గిరిగారు కేంద్ర ఎన్నికల సంఘాన్ని అభ్యర్థించారు వీరి అభ్యర్థనను కేంద్రసంఘం మన్నింపలేకపోయింది. కాళేశ్వరరావుగారికి, వారు నమ్మతించిన నియోజకవర్గాన్ని యిచ్చినట్లే గిరిగారికిన్నీ వారు మొట్ట మొదట దరఖాస్తు పెట్టుకున్న నియోజకవర్గాన్నే ఇచ్చింది. తమ నియోజక వర్గం ఎలాంటిదో, అక్కడి పరిస్థితులు ఎలాంటివో కూడా తెలుసుకోనక గిరిగారు నియోజక వర్గాన్ని ఎన్నుకున్నారంటే విశ్వసించడంకష్టం. ఒక నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడానికి తీర్మానించు కునేటప్పుడు ఆ నియోజకవర్గ పరిస్థితులు వారికి తెలియవని భావించడం సాధ్యం గాదు.

ఈ విధంగానే కేంద్ర ఎన్నికలసంఘం నిర్ణయాలు ప్రకటితమౌతున్నకొద్దీ ఎంద రెందరో 'కాంగ్రెస్' నాయకులు బయటపడటం ఎక్కువవుతున్నది పంజాబ్‌లో గోపీచంద్ భార్గవావర్గం ఇంచుమించు ఈ ధోరణిలోనే ప్రవర్తించింది బొంబాయిలో కొందరు కాంగ్రెస్ నాయకులు కొందరు వ్యక్తులపై తమకుగల ద్వేషభావాన్ని ప్రదర్శించేందుకు కాంగ్రెస్ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించారు.

కొత్తగా కాంగ్రెస్‌లో చేరినవారు, కాంగ్రెసే ఆశయాల్లో అంతగా విశ్వాసం లేనివారు ఈ విధంగా ప్రవర్తించడంలో అసహజం ఏమీ ఉండదుగాని, డాక్టర్ భార్గవ, అయ్యదేవర కాళేశ్వరరావు, వి. వి గిరి. ప్రభృతులు ఈ విధంగా ప్రవర్తించడం అసాధారణ విషయం అని చెప్పకతప్పదు. అభ్యర్థిత్వాలు నిరాకరించబడినంతో మాత్రాన కాంగ్రెసు పదవి, కాంగ్రెసుతో గొడవేయక కాంగ్రెస్ నాయకులు స్వార్థాన్ని లెక్కచేయక పనిచేయాలని కాంగ్రెస్ కార్యకర్తల్ని హెచ్చరించడాన్ని ఆసూయగను ఎందరు కాంగ్రెసువాదులు అనుసరిస్తారో చూడాలి

ఆచార్య కృపలానీ, ప్రఫుల్ల చంద్రఘోష్. ప్రకాశం, పంగా కిలన్నవ ప్రభృతులతో ప్రారంభమైన ఈ నిష్క్రమణ ఉద్యమం ఎవరితో ఎక్కడి సమాప్తమౌతుందో ఎన్నికలు పూర్తి అయిన తరువాతగాని స్పష్టంకాదు. కాంగ్రెస అభ్యర్థిత్వాల నివ్వడంలో ప్రదేశ్ ఎన్నికల సంఘాలు అవ్యవస్థకంటే కూడా ఎక్కువ అప్రమత్తతతో వ్యవహరించవలసి వుండెనని ఈ సంఘటనలు సూచిస్తున్నవి

## మద్రాసు విశ్వవిద్యాలయ పరీక్షా ఫలితాలు

బి. టి., బి. వి. యస్.
బి. యల్, పరీక్షలు

మద్రాసు, నవంబరు 8. ఈ సెప్టెంబరు నెలలో జరుపబడిన పరీక్షలలో యీ దిగువ నెంబర్ల వారు ఉత్తీర్ణులైనారు.

బి. టి. (కొత్తనిబంధనలు)

(లిఖితము)
2 వ తరంగతి : 26 35 47 58
3 వ తరంగతి 1 2 5 7 టు 11 13 టు 20 23 27 28 34 38 టు 40 48 టు 56 59 టు 63 65 టు 69 71 73 74 76 టు 81 83 టు 85 87 టు 89 91 టు 97

(ప్రాక్టికల్)
2 వ తరంగతి : 31 మాత్రమే.
3 వ తరంగతి 29 30 32 66.

(పూర్వ నిబంధనలు)
2 వ తరంగతి . 117 118
3 వ తరంగతి . 101 103 109 112 టు 115.

బి. వి. యస్‌సి. ప్రలిమినరీ
2వ తరంగతి 2 5 6 8 10 11 12 14 16 19 21 టు 28 30 32 టు 35 38 టు 41.

బి. వి యస్‌సి ఇంటర్మీడియేట్ పార్ట్ 1
2వ తరంగతి 43 టు 46 48 టు 51 55 టు 63 67 టు 69 73 75 76 78 టు 82 86 88 టు 90 92 94 96 97 99 టు 103.

పార్టు II
2వ తరంగతి: 104 106 టు 122 124 టు 149 151 టు 156.

బి. వి యస్‌సి ఫైనల్
2వ తరంగతి. 158 టు 163.

గైనకాలజీ, ఆబ్స్టెట్రిక్స్‌లో డిప్లొమా పరీక్ష (డి జి. ఒ)
2 4 6 8.

ఓటోరింగ్ లారిక్‌గోలజీ డిప్లొమా పరీక్ష (డి. యల్. ఓ)
పార్టు I
12 13 15
పార్టు II
15 16 18

ఆప్తల్మాలజీ
9 నెంబరు విద్యార్థి ఫలితము ప్రకటించకుండా నిలిపి వేయబడింది.

యఫ్. యల్.
2 వ తరంగతి . 24 30 72 155
3 వ తరంగతి : 2 టు 4 6 14 16 23 26 టు 29 34 35 37 38 41 42 44 46 47 52 54 55 60 64 టు 68 71 74 75 77 81 83 టు 85 88 90 92 టు 94 99 101 102 106 114 120 121 124 125 127 130 134 136 140 141 143 టు 147 149 151 153 154 156 157 162 టు 164 168 170 171 175 176 178 181 185 టు 187 189 191 193 195 టు 200 202 206 210 టు 213 215.

బి. యల్.
2 వ తరంగతి . 219 మాత్రమే.
3 వ తరంగతి : 217 218 221 టు 223 225 228 టు 232 234 టు 237 239 242 244 247 248 250 251 253 256 టు 259 261 262 264 265 268 273 టు 275 279 టు 281 285 286 288 293 టు 295 298 302 304 307 టు 310 316 317 319 టు 323 325 326 329 330 332 టు 334 336 టు 338 341 టు 343 345 346 348 349 351 టు 353.

దభాలుగా పరీక్షలు పూర్తిచేసినది 269 నెంబరు విద్యార్థి మాత్రమే

యం. యల్ సి లెఖ్ఖలు
1 వ తరంగతి. 2 3.
2 వ తరంగతి . 1 4.

ఆర్గానిక్ కెమిస్ట్రీ
1 వ తరంగతి : 5 6.

ఫిజికల్ కెమిస్ట్రీ
2 వతరంగతి : 7 మాత్రమే.

## ఆస్ట్రేలియాలో మొదటి క్రికెటు టెస్టు

బ్రిస్బేన్, నవంబరు 9. న్యూఇండీస్ జట్టునకు, ఆస్ట్రేలియా జట్టునకు ఇక్కడ నేడు ప్రారంభమైన మొదటి క్రికెటు టెస్టునందు వెస్టుఇండీస్ జట్టు ముందు బాటింగుచేయుట మారంభించి మొదటి ఇన్నింగ్సులో ముత్తం 216 పరుగులు చేశారు. నేటి నాయంకాలం ఆట నిలిపివేసే సమయానికి ఆస్ట్రేలియాజట్టు పరుగులేమీ లేకుండా 16 పరుగులు చేశారు

## తపాలా పెలవుదినం

13-11-51వ తేదీ సుంకరివారము "సరుకునాడే" పండుగను మరుటవలన ఆఫీసులకు పెలవుదినం రిజిస్టర్ కాని ఉత్తరాలు వగైరా మాత్రం బట్వాడా చేయబడును. ఒక్కటే బట్వాడా ఉండును.

## మౌంట్‌బాటన్ దౌత్యం .... (45)

అలెన్ కాంబెల్ జాన్సన్

# రక్షణసంఘచర్య జూనాగఢ్ సమస్య

గవర్నమెంటు భవనం, న్యూఢిల్లీ, 8, నవంబరు, 1947, శనివారం

సమస్త రక్షణ సంఘం నేడు తిరిగి సమావేశమైంది దీనికి జిన్నా, లియాఖతలీఖాన్‌లు హాజరయ్యేటట్లు చూడాలని మౌంట్‌బాటెన్ విశ్వ ప్రయత్నం చేశారు గాని, అదంతా బూడిదలో పోసిన పన్నీరే అయి పూరుకుంది పాకిస్తాన్ తరఫున కమ్యూనికేషనుల మంత్రి అబ్దుర్రబ్ నిస్తార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మహమ్మదలీ ఈ సమావేశానికి హాజరైనారు. మహమ్మదలీకి అప్పుడే కరాచీ ప్రభుత్వంలో పలుకుబడి హెచ్చిపోయింది నిస్తార్‌కు, మహమ్మదలీకి బింగు చేస్తూ, దానికి నెహ్రూను, వి. పి. నిన్నూడా మౌంట్‌బాటెన్ ఆహ్వానించారు ఆ తరువాత సమావేశాలు ప్రారంభమైనాయి. నెహ్రూ, నిస్తార్ ఒక గదిలోనూ, మహమ్మదలీ, వి. పి. లు మరో గదిలో మంతనాలకు దిగారు.

ఒక సమస్య వున్నదంటే, దాన్ని ఎట్టి వాదోపవాదాలకు, లేదా ప్రచారాలకు తావులేకుండా, తేల్చుకోవడానికి ఇరువర్గాలవారికి సమతిమయ్యేవిధంగా, ఆచరణయోగ్యమైన పథకాన్ని ఒక దాన్ని తయారుచేయడానికి గట్టి ప్రయత్నం ఈ సందర్భంలో జరిగింది. ఇట్లా జరగడానికి ఇదే మొదటిసారి.అని చెప్పినా అందులోతప్పు లేదు. అనుకున్న దానికంటే యెక్కువయైన అంగీకార భావం ఈసమావేశంలో తొలకరిల్లింది. అయితే పైని కోపసంహారణాన్ని గూర్చి మాత్రం విరుద్ధాభిప్రాయాలు పొటమరించాయి ఇండియా సైన్యాలు, కాశ్మీర్‌లో ప్రవేశించిన కొండజాతి దుండగీళ్లు ఒకేసారి ఉపసంహరింపబడాలని పాకిస్తాన్ పట్టుదలవహించింది. ముందు ఆ కొండజాతి వాళ్లను ఉపసంహరించండి, తర్వాత మా సైన్యాలను ఉపసంహరిస్తాం అని ఇండియా వాదించింది. ఈ వాదానికి ప్రోద్బలం చేకూరుస్తున్నాన న్నట్లు కాశ్మీర్ నుంచి వచ్చిన వార్తలు ఇండియా సైన్యాలు భారములల్లాను ఆక్రమించుకొన్నట్లు, అనుకున్న ప్రకారం విజృంభించి పనిచేస్తున్నట్లు వచ్చాయి. ఇక మౌంట్‌బాటన్ నిష్పాతిగా లండన్‌కు సమకు టుంబంగా పోయిరావచ్చు రెండు రోజుల క్రిందట అంతా అయోమయంగా వున్న పరిస్థితి చేటికి ఇట్లా విశదమైపోయింది. రేపే మౌంట్‌బాటన్‌లు రాజుగారి కూతురు పెళ్లికాను లండన్‌కు పోతున్నారు

## జూనాగఢ్ వ్యవహారం

కాశ్మీర్ సంగతి ఇట్లా వుంటే, జూనాగఢ్ కొత్త తాపత్రయానికి దారి తీసేదిగా పరిణమిస్తూ వచ్చింది. గత సోమవారంనాడు జరిగిన రక్షణసంఘం సమావేశంలో ఏదో సర్వసామాన్యమైన విషయంగా యిది తేలిపోయింది. అప్పటికీ ఇండియా సైన్యాలు మంగ్రోలు, బబారియావాడలలో ప్రవేశించాయి ఆ ప్రవేశించడంలోను అతి శాంతియుతంగా ప్రవేశించాయి అందువల్ల పటేల్, దీనికి సంబంధించిన పెద్ద సమస్యలు కొన్ని తేలిగ్గా తేలిపోయేవరకు జూనాగఢ్‌ను ఆక్రమించుకో కుండా వూరుకుంటాడని భావించడం తర్కసహంగానే కన్పిస్తున్నది.

కాని ఇవ్వాళ్ళి తెల్లవారఝామున ఒంటికంటుకు జూనాగఢ్ దివాను భారతప్రభుత్వానికి ఒక కబురుపంపాడు. జూనాగఢ్‌లో పరిస్థితిఅంతా అస్తవ్యస్తంగా ఉంది ఇప్పుడుమీరు ఈ సంస్థానం పరిపాలనను వహించండి చేరికనుగూర్చిన అంశాలను తీరువాతి తేల్చుకో వచ్చు అంటూ ఆయన ఈ ప్రభుత్వాన్ని అర్థించాడు లియాఖత్‌కు గూడా తన ఈ నిర్ణయాన్ని దివాను తెలియచేశాడు. ఇందులో నేను ప్రజల అభిప్రాయానికి విరుద్ధంగా చేసింది ఏమీ లేదు నవాబు గూడా ఇందుకు అంగీకరించారు. అని ఈయన ఆయనకు తెలియజేసారు. ఈ కబురు పంపడానికి కొంచెం ఇటుగానో, అటుగానో నవాబు కరాచీకి బయలు దేరివెళ్ళిపోయాడు. నవాబు ప్రభుత్వం గూడా ఇండియా ఆక్రమణకు ఆమోదాన్ని తెల్పింది. ఇండియా ప్రభుత్వం దివాను అభ్యర్థనను అంగీకరించింది. రాజకోటలో ప్రాంతీయ కమిషనర్ వున్నారు. ఈ ఆక్రమణ భారాన్ని ఆయనమీద వుంచి,అంగుకు అనువుగా ఉత్తర్వులను గూడా భారతప్రభుత్వం జారీచేసింది

ఈ వ్యవహారం అంతా వుదయాన్నే జరిగిందిగాని, మౌంట్‌బాటన్‌కు సాయంత్రంగాని దీనినిగూర్చి చెప్పలేదు. అధికార ప్రదానం అంటూ జరిగినతర్వాత భారత ప్రభుత్వం మౌంట్‌బాటన్‌తో సంప్రతించకుండా ను, ఆఖరికి తెలియపరచకుండా ఏ ఒక్క విధానాన్నిగాని అమలు జరిపి వుండలేదు. అందుకు ఇది ఒక్కటే తభాస. పటేల్, వి వి దీన్ని గూడా ఆయన ముందువుంచి విధించాం ఎందుకని అనుకోని వుంటారు మౌంట్‌బాటన్ వారు అనుకోనే ఇట్లా చేసి చేశారని భావిస్తున్నారు.

ఈగోల ఇట్లా వుండగా, పైజాంగోల మరి మితిమీరి పోతున్నది ఢిల్లీలో తనకు అనుకూల్యం అన్నది ఏమున్నా వుంటే, దానినంతా గూడా ఈ పైజాం సరంపేని నేతులు నూనె ఖర్చు పెట్టడమే నిర్భీతంగా ఖర్చు పెట్టేసేటంటున్నారు యాధాప్రతి సమాధానం మీద సంతకంచేయడానికి ఇంకా కొంచెవ్యవధి కావాలని ఆయన కోరినన్నీ ఈడెక్ కోరినదిగా కోరుతున్నారు ఆ వ్యవధి అర్థంకి ఆ ఆనుకూల్యాన్నంతా తాకుచువ పెట్టి వేస్తున్నారు ఆయన పంపిన ప్రతినిధివర్గం నాల్గుగోడల మధ్య ఢిల్లీలో వుండి, ఈనాల్గు గోడల్లోను జరిగిన బ్రహ్మాండ ప్రయత్నాలకు లొంగివచ్చి, పైజాంనేని ఎట్టిమార్పూ లేకుండా ఈ ఒప్పందాన్ని అంగీకరింపచేస్తామని ఒప్పుకొని నిన్న నే బయలుదేరి వెళ్ళారు, ఇప్పుడు మౌంట్‌బాటన్ లండనుకు ప్రయాణం పెట్టుకొని వున్నారు. ఈ ఆపరా చూసుకొని, 25 నవంబరు దాకా, ఈ వ్యవహారం తాయిదా పడేటట్లు చూడవలసిందని పైజాం వర్తమానం పంపించారు. మౌంట్‌బాటన్ ప్రభుత్వాన్ని కలుసుకొని మాట్లాడి, వారి సమ్మతిని పొంది, అట్టి తాయిదాకు తాను అంగీకరిస్తున్నట్లు సమాధానం పంపారుగాని, ఈసూచనలోగా ఒప్పందం కుదిరితే సరి సుమా! అని హెచ్చరించారు

# రష్యా-అమెరికాలమధ్య ఇండియారాయబారం?

వాషింగ్టను, నవంబరు 9: అమెరికా, ఫ్రాన్సు, ఇంగ్లండు వగైరా పశ్చిమరాజ్యాలకూటమినికిన్నీ, రష్యాకున్నూ ఏర్పడివున్న వైరుధ్య వైమనస్యములను తొలగించి ఉభయ రాజ్యకూటములనుసమాధానపరచి సామరస్యమును చేకూర్చడానికై భారతదేశం వంటి తటస్థరాజ్యం మధ్యవర్తిత్వం వహించడం సాధ్యపడుతుందని అమెరికాలో వాషింగ్టన్ నగరంలోని రాజకీయ వ్యవహారజ్ఞులు చెప్పుకుంటున్నారు

## విషిన్‌స్కీ ప్రతిపాదనలు

(1 వ పేజీ తరువాయి)

"కన్సర్వేటివ్ పార్టీ ఎన్నికలలో గెలుపొందడానికి పూర్వం ప్రభుత్వ వ్యతిరేకతగా ఉన్న సమయంలో 'అమెరికన్ అఫైర్సు'లో వ్రాస్తూ, ప్రొగ్రెశాలతో వాణిజ్య సంబంధాల అవశ్యకత గురించి ఆయన కోరినన్నీ ఈడెక్ ముచ్చటించారు. ఈడెక్ విదేశాంగ మంత్రి అయినప్పటికీ ఆయన అభిప్రాయాలు ఇంతలో మారిపోయాయని నేను తలచడంలేదు రెండురోజుల క్రిందట కామన్సు సభలో చర్చిల్ చేసిన ప్రసంగం అనుపరించి బ్రిటన్ ఆర్థిక పరిస్థితి విషమించినట్లు స్పష్టమౌతుంది ఆయుధోత్పత్తి కార్యక్రమాలవల్ల ఆసియాలోని వెనుకపడిన దేశాలు కూడా కష్టనష్టాలకు గురి అవుతున్నవి. తన విధానం అనుసరించని దేశాలకు హైడ్రోజన్ బాంబులు, ఆటమిక్ ఆయుధాలు చూపి అమెరికా బెదిరిస్తున్నది.

"కొరియాలో అమెరికాయేయుద్ధం ప్రారంభించినది. అవసరమైతే ఈ ఆరోపణ బుజువుపరచడానికి తగినన్ని ఆధారాలు చూపగలను. యుద్ధ విరమణ సంభాషణలకు అడ్డంకులు కల్పించవద్దని అమెరికా ప్రభుత్వం జనరల్ రిడ్జివేకు సూచిస్తే ఆ సంభాషణలు సఫలం కాగలవు.

"ఇక ఇప్పుడు సోవియెట్ పై దురాక్రమణకు తయారుచేసిన పథకాలలో టర్కీ, గ్రీసు, పశ్చిమ జర్మనీ దేశాలను కూడా చేర్చుకొనడానికి పశ్చిమ రాజ్యాలు ప్రయత్నిస్తున్నవి. అమెరికా భద్రతకు భంగం కలిగినదని తమ అనుయాయులను నమ్మించడానికిగాను రష్యాలో ఆటంబాంబు పరీక్షలు జరిగిన వార్తలను పశ్చిమ రాజ్యాలవారు ప్రచారం చేస్తున్నారు అమెరికాపై కాని, మరే ఇతర దేశంపై కాని దాడి చేసే తలంపు రష్యాకు లేదు. పశ్చిమ రాజ్యాలకు తమలక్ష్యాల సాధనకై సమితిని ఉపయోగించుకోవడానికి ప్రయత్నిస్తున్నవి.

"వైనాకు సభ్యత్వం ఇవ్వమంటూ రష్యాచేసిన అభ్యర్థనను సమితి పెడచెవిని పెట్టినది పైగా సమితి సిద్ధాంతాలకు విరుద్ధంగా కమ్యూనిస్టుల ప్రభుత్వంపై దురాక్రమణ దర్యప్తు కూడా జరిపినది మరొక ప్రపంచ యుద్ధం సంభవించేటట్లు చేయడానికి జరిగిన నిర్ణయాలను సమితి సభ్య దేశాలలో కొన్ని బలపరచడం శోచనీయం ఇక ఇప్పుడు ఐక్యరాజ్య సమితి అమెరికన్ గుత్త వ్యాపారస్తుల కీలు బొమ్మగా కూడా తయారైనది.

"ఈపరిస్థితి ఇదివిధంగా చిరకాలం ఉండడానికి వీలులేదు యుద్ధ శక్తులను మనం ప్రతిఘటించగ వలసి ఉన్నది."

## ఎన్నికల పోలింగ్ తేదీల నిర్ణయం

(1-వ పేజి తరువాయి)

వార్ కోయిల్, కర్నూలు.

జనవరి 25, 1952- పాతిపట్నం, బందరు, ఎలూరు, ఇరోడ్, పెర్మంబటూరు.

## అసెంబ్లీ పోలింగు తేదీలు : రాష్ట్రప్రభుత్వ ప్రకటన

రుదరాసు, నవంబరు 9 ప్రజాప్రతినిధ్య కాపన నిబంధనల ననుసరించి రాష్ట్రంలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలను అసెంబ్లీకి పంపబడ్డను ఎన్నుకొనవలసిందని మద్రాసు గవర్నరు నవంబరు 7 తేదీన పుత్రిక్ష్ చేసినంగుల పరిధి సంబంధాల శక్తన్ 30 ఎ, బి, సి, డి కౌజుల ననుసరించి నియోజకవర్గాలలో ఎన్నికకు ఈక్రింది కార్యక్రమమును గవర్నరు నిర్ణయించారు.

(ఎ) నామినేషనులు దాఖలుచేయుటకు ఆఖరు తేదీ నవంబరు 21.

(బి) నామినేషను పత్రాల పరిశీలన నవంబరు 28

(సి) అభ్యర్థిత్వాల ఉపసంహరణ ఆఖరు తేదీ డిసెంబరు 1.

(డి) అవసరమైన ఎడల పోలింగ్ కాలంలో ఉదహరించిన నియోజకవర్గాలలో ఉదహరించిన తేదీన జరుగుతుంది.

## షెడ్యూల్డు

నియోజకవర్గాల పేర్లు

1952 జనవరి 2 –భద్రాచలం, పెద్దాపురం, బూరుగుపూడి, రాజమండ్రి, పామర్రు, అమలాపురం, రాజోలు, ఒంగోలు, కోవూరు, ఆత్మకూరు, కావలి, ఉదయగిరి, కనిగిరి, కందుకూరు, దర్శి, బళ్లారి, రాయదుర్గం హోస్పేట్, కుడ్లిగి, హర్పనహళ్లి

జనవరి 5.- వినుకొండ, పల్నాడు, చెల్లంకొండ నరసారావుపేట, చిలకలూరిపేట, గూడూరు, వంకటగిరి, రాపూరు, నెల్లూరు, కర్నూలు, ఆదోని, శింగుపర్తి

జనవరి 8:- చోడవరం, మార్కుల విశాఖపట్నం, పరవాడ అనకాపల్లి ఎలమంచిలి, పాయకరావుపేట గోలుగొండ, తుని, పత్తెనపల్లి, గుంటూరు, ప్రత్తిపాడు, పొన్నూరు, చీరాల.

జనవరి 9.- దోన్, కల్యాణదుర్గం, తాడిపత్రి, అనంతపురం.

జనవరి 11 దుగ్గిరాల, తెనాలి, అమృతలూరు రేపల్లె, బాపట్ల వాసర్ మన్ పేట మార్కాపురం, పెరంబూర్

జనవరి 12. విజయనగరం, భీమునిపట్నం, అలమండ, శృంగవరపుకోట పిఠాపురం కాకినాడ, రామచంద్రాపురం, అనపర్తి, పెనుగొండ, పాలకొల్లూర్ నుంకశిర, కడిరి ధర్మవరం.

జనవరి 16; శ్రీకాకుళం పాలకొండ నరసన్నపేట, కంకిపాడు, నూజివీడు గుడివాడ, కైకలూరు, జగ్గయ్యపేట విజయవాడ, కంచికచర్ల తిరువూరు, మంగళగిరి మాల్కాపురం, కందుకూరు, పందాల్, కోయిలకుంట్ల, నందికొట్కూరు హార్పర్ వయ్యిదీపాలు, తిరువళిక్కేణి, సైదాపూర

## 1 వ అనుసూచి.

[ 2 వ విధి (1) (a). ]

1 వ నమూనా.

నోటీసు నమూనా.

( 8 వ విధి. )

మద్రాసు విధానసభనియోజకవర్గాలపురం నిర్వాచన క్షేత్రము 11-2-1952 తేదీన లేక తేదీముందు ఒక సభ్యుని ఎన్నుకొనవలసినదిగా కోరబడియుండులవలసను సదరు నిర్వాచన క్షేత్రమునకు రిటర్నింగు ఆఫీసరగు నేను ఈ క్రింది పబ్లిక్ నోటీసును ఇందుమూలముగా ఈయుచున్నాను :

పబ్లిక్ నోటీసు

(i) ఎన్నుకొనవలసిన వ్యక్తి సంఖ్య * ఒకటి.

(ii) నామనిర్దేశ పత్రములను ఈ క్రింద సంతకముచేసి యుండు వారికి నంద్యాల పట్టణంలు వారి ఆఫీసులో లేక వాటిని అందుకొనుటకు వారికి అనివార్యముగా వీలులేనియెడల అసిస్టెంటు రిటర్నింగు ఆఫీసరుకు నంద్యాల పట్టణ అందజేయవచ్చును. వాటిని 21-11-1951 (తేదీన) లేక తేదికి ముందు ఉదయము 11 గంటలు మొదలు సాయంత్రము 3 గంటలలోపల సమర్పించవలెను.

(iii) నామనిర్దేశ పత్రి నమూనాలు పైన చెప్పబడిన వ్యక్తుల ఆఫీసులలో 9-11-51 (తేదీ) నుండి 21-11-51 (తేదీ) వరకు ఉదయం 11 (గంటలు) మొదలు సాయంత్రం 3 (గంటలు) వరకు పుచ్చుకొనవచ్చును.

(iv) నామనిర్దేశ పత్రములు నంద్యాల సబ్ కలెక్టరువారి ఆఫీసు (స్థలము)లో 28-11-1951(తేదీ)న ఉదయము 11(గంటల) కుపరిశీలింపబడును.

†(v) ఎన్నికలలోపోటీ జరిగియెడల పోలు 16-1-1952 తేదీన ఉదయం 7 గంటలు మొదలు 12 గంటలవరకును మధ్యాహ్నం 1 గంట నుండి 5 గంటల వరకును జరుగును.

ఎస్. కృష్ణస్వామి,
తేది 7-11-51 రిటర్నింగు ఆఫీసరు.
నంద్యాల.

* అనుసూచిత జాతులకు గాని, అనుసూచిత జనజాతులకు గాని, ఆసాములోని స్వాయత్త జిల్లాకు గాని ప్రత్యేకించి యుండని స్థానములు లేక స్థానములలో దేనినైనను భర్తీచేయుటకు చెందిన ఎన్నిక విషయములో దీనిని వదలి వేయవలెను. షిలాంగు కన్టోనుమెంటు మరియు నునిసిపాల్యిటీ చేరియుండు నిర్వాచన క్షేత్రములోని ఎన్నిక ఇందు చేరియుండును.

† పోస్టల్ బ్యాలటు ద్వారా మాత్రము ఓట్లు రికార్డుచేయు ఎన్నిక సందర్భములో దీనిని వదలివేయవలెను.

## 1 వ అనుసూచి.

[ 2 వ విధి (1) (a). ]

1 వ నమూనా.

నోటీసు నమూనా.

( 8 వ విధి. )

మద్రాసు విధానసభనియోజకవర్గం నిర్వాచన క్షేత్రము 11-2-1952 తేదీన లేక తేదీముందు ఒక సభ్యుని ఎన్నుకొనవలసినదిగా కోరబడియుండులవలసను సదరు నిర్వాచన క్షేత్రమునకు రిటర్నింగు ఆఫీసరుగానైన శ్రీ ఎస్. కృష్ణస్వామి I. A. S. నేను ఈ క్రింది పబ్లిక్ నోటీసును ఇందుమూలముగా ఈయుచున్నాను :

పబ్లిక్ నోటీసు

(i) ఎన్నుకొనవలసిన వ్యక్తి సంఖ్య * ఒకటి.

(ii) నామనిర్దేశ పత్రములను ఈ క్రింద సంతకముచేసి యుండు వారికి నంద్యాల పట్టణంలు వారి ఆఫీసులో లేక వాటిని అందుకొనుటకు వారికి అనివార్యముగా వీలులేనియెడల అసిస్టెంటు రిటర్నింగు ఆఫీసరుకు నంద్యాల పట్టణ అందజేయవచ్చును. వాటిని 21-11-1951 (తేదీన) లేక తేదికి ముందు ఉదయము 11 గంటలు మొదలు సాయంత్రము 3 గంటలలోపల సమర్పించవలెను.

(iii) నామనిర్దేశ పత్రి నమూనాలు పైన చెప్పబడిన వ్యక్తుల ఆఫీసులలో 9-11-51 (తేదీ) నుండి 21-11-51 (తేదీ) వరకు ఉదయం 11 (గంటలు) మొదలు సాయంత్రం 3 (గంటలు) వరకు పుచ్చుకొనవచ్చును.

(iv) నామనిర్దేశ పత్రములు నంద్యాల సబ్ కలెక్టరువారి ఆఫీసు (స్థలము)లో 28-11-1951(తేదీ)న ఉదయము 11 (గంటలకు) పరిశీలింపబడును.

†(v) ఎన్నికలలోపోటీ జరిగియెడల పోలు 16-1-1952 తేదీన ఉదయం 7 గంటలు మొదలు 12 గంటలవరకును మధ్యాహ్నం 1 గంట నుండి 5 గంటల వరకును జరుగును.

ఎస్. కృష్ణస్వామి,
తేది 7-11-51 రిటర్నింగు ఆఫీసరు.
నంద్యాల.

* అనుసూచిత జాతులకు గాని, అనుసూచిత జనజాతులకు గాని, ఆసాములోని స్వాయత్త జిల్లాకు గాని ప్రత్యేకించి యుండని స్థానమును లేక స్థానములలో దేనినైనను భర్తీచేయుటకు చెందిన ఎన్నిక విషయములో దీనిని వదలి వేయవలెను. షిలాంగు కన్టోనుమెంటు మరియు నునిసిపాల్యిటీ చేరియుండు నిర్వాచన క్షేత్రములోని ఎన్నిక ఇందు చేరియుండును.

† పోస్టల్ బ్యాలటు ద్వారా మాత్రము ఓట్లు రికార్డుచేయు ఎన్నిక సందర్భములో దీనిని వదలివేయవలెను.

## రేడియో

### నవంబరు 11 ఆదివారం

విజయవాడ

ఉ 7 తెలుగున వా॥ 7-15 మద్రాసు (బి) వరె 7-30 మద్రాసు (ఎ) వరె 8 అంగ్లమున వా॥.
మ॥ 1 మద్రాసు (బి) వరె 1-30 మద్రాసు (ఎ) వరె 1-40 హిందీలో వా॥ 1-50 తెలుగున వా॥ 4 బొమ్మరిల్లు విన్యాసము ఎడిర కాపుశ్వరరావు విలువుపాట పోలంకి నాటిక వడిగ్రాలు పాట దీర్పర్ కథ ఏపానంచి చిలుకపలుకులు మొ॥.
సా॥ 5-30 హిందుస్థాని సంగీతం ఎం రామలింగభాగ్వత్ 5-50 అల్లం కోటీశ్వరిరావు గోటువాద్యం 6-10 స్థానికప్రకటనలు వాతావరణము 6-20 గీతమంజరి (బి) ఘంటసాల వెంకటేశ్వరరావు 6-30 గ్రామస్థులకార్యక్రమం పాతాళ భైరవి గీతకారుడు 7 తెలుగున వా॥ 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 హిందుస్థానిసంగీతం ఎం రామలింగభాగ్వత్ 7-45 షర్దరసమలు. బొడపర్సనము ప్రసంగం శ్రీ కళ్యాణానంద భారతీ మతాచార్య స్వామి 8 షెక్ అదు-సా హెచ్ నాగిపర్సరం 9 అంగ్లమున వా॥ 9-15 శ్రోతలు కోరిన పాటలు (బి) 9-30 ముగింపు.

మద్రాసు (ఎ)

ఉ॥ 7 ప్రాగరమ 7-30 ఉదయనగానము ముకేశ్. రఫీ. మరియా, లతామంగేష్ కరీ. గీతాంజలి. ఆశా. జి. ఎండురాపి కంపాదీ. సైగార్ రి అంగ్లమున వా॥.
మ॥ 1 టి. పి. విశ్వనాథన్ ఆర్కెస్ట్రా వారు 1-30 శతమంజరి (బి) 1-40 హిందీలో వా॥ 1-50 ఫిలిపంగీతం (బి) చక్రధారి, కన్నియరాజాదిలి పిరంగి. 2-10 గానమంజరి (బి) అమీర్ ఖాన్ కర్నాటకి ఇందుమతి మాంద్యాడి ఎస్ పి పిసంకోకిలం, సులోచనా మహాదేవన్. పి ఎ పెరియనాయకి ఎం కృష్ణకుమారి 2-30 చెందు తమిళ గీతకాగుపుమ. తిరునిండి 3 ఎస్ బాలచందర్ వీణ 4 మలయాళమున పూవు కము 4-15 కన్నడమున నాటిక 4 30 పాశ్చాత్యసంగీతం (బి)
సా॥ 5-30 ముదిగొండాభ్ ఎస్. కృష్ణమూర్తి 6 అంగ్లమున వా॥ 6-10 సానిక ప్రకటనలు వాతావరణము 6-15 ఎస్ విశాలాక్షి 6-45 ఎస్. పట్టాభిరామ 7-30 గీతమంజరి (బి) నామినర్ పర్ పవళక్కొడి. లాహోర్. టి.ఎల్.ఆర్. 7 45 (బి) వరె 9 అంగ్లమున వా॥ 9-15 కవలూరు ఎం. సుబ్రహ్మణ్యం 9-45 పాశ్చాత్య సంగీతం (బి) 10-30 ముగింపు.

మద్రాసు (బి)

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 ఉదయగానము (బి) కె వి. కేశవరావతార్ సీలం డి. లెల్లం అయ్యంగార్ 7-30 పిల్లల కార్యక్రమం తమిళమున 8 (ఎ) వరె

మద్రాసు 1 (ఎ) వరె 1-30 అంగ్లమున వా॥ 1 40 ఫిలింసంగీతం (బి) మోహిని. నల్లతంకా. నిర్మోక్ 1.50 తెలుగున వా॥ 2 వీణ వింయవిద్వాంసుడు 2-15 అలవిరువు నిర్వహణ న్యాయ తిరామనరావు 3 (ఎ) వరె 4 కదంబం (బి) నుండిరిస్సు, ఎం ఎస్. వసంతకుమారి జి ఎన్. బాలసుబ్రహ్మణ్యం. నరలక్ష్మి. రాజేశ్వరరావు ఆబుల్ బాదర్. మిశేల తండే. తమిళ శంకరశాస్త్రి వీణ టి. పౌరయ్య వయోలిన్
సా॥ 5-30 (ఎ) వరె 6-20 పాయం సంగీతం (బి) టి. ఆర్. మహాలింగం వేణువు. కె. సుబ్రహ్మణ్యం వీణ 6.30 గ్రామస్థుల కార్యక్రమం 7-30 (ఎ) వరె 7-45 విజయలక్ష్మి వరరాజన్ 8-15 తిరువలంగాడు ఎస్. సుందరేశయ్యర్ వయోలిన్ 9 (ఎ) వరె 9 45 శ్రోతలు కోరిన పాటలు (బి) 10-30 ముగింపు.

హైదరాబాద్

ఉ॥ 7 తెలుగున వా॥ 7-15 తెలుగు హిందీలో నేటి కార్యక్రమనమీక్ 7-20 ఎఆ.సి. రామానుజాచారి 7-50 క్రేమాంజలి (బి) 8 అంగ్లమున వా॥ 8-15 గీతావళి (బి) 8-30 జహూర్ ఆలీఖాన్ 8-45 గులాంయాజ్ దాసీ. 9-15 బాలవినోదల బాలనాయుడు. బుర్రకథ రాతయ్య హిరోకుడు నాంగోషి
మ॥ 12-30 శాస్త్రీయ సంగీత్ (బి) హిందీలో పిల్లల కార్యక్రమం 1-30 అంగ్లమున వా॥ 1-40 గీతమంజరి (బి) 1-50 తెలుగున వా॥
సా॥ 5 30 మహారాష్ట్రమున కార్యక్రమం 6 అంగ్లమునవా॥ 6-10 సానికప్రకటనలు 6-20 వడదరినాథ్ 6-35 శ్రోతలు ఉత్తరాలకి జవాబులు 6-45 గ్రామసీమ రత్నాలు టి. సత్యనారాయణ 7 తెలుగున వా॥ 7-15 గ్రామసీమ బుర్రకథ బి. విదుమాలాక్షి విశేషాలు మార్కెటు రకలు వాతావరణము 8-15 పంచవర్షప్రణాళిక వర్ష 8-30 జహూర్ అలీఖాన్ 8-45 అమ్మిరావు 9 అంగ్లమున వా॥ 9-15 హిందీలో వా॥ 9-30 మాంతి పద్మనాభరావు 10-15 ముగింపు.

## కార్పొరేషన్ బ్యాండు

మద్రాసు, నవంబర్ 9 రేపు సాయంకాలం ఐదున్నర గంటలకు పోర్టు వీధిలో కార్పొరేషన్ బ్యాండువాద్య సమ్మేళనం ఉంటుంది.

## హైద్రాబాదు రివిన్యూ అధికారులపై లోహియా అభాండం

హైదరాబాదు, నవంబరు 7: కాంగ్రెసు ఎన్నికల నిధికి విరాళాలిస్తేనే కాని పల్లకొడంటూ హైద్రాబాదు సంస్థానంలోని కొన్ని ప్రాంతాల రివిన్యూ అధికారులు కంట్రాక్టర్లనుంచి ఆబ్కారి బాకీలు జమకట్టుకోవడానికి నిరాకరిస్తున్నట్లు సోషలిస్టు నాయకుడు డాక్టరు రామమనోహర్ లోహియా ఇవాళ ఒక ఆరోపణ చేశారు.

## చెన్నపురి ఆంధ్రవిద్యార్థి విజ్ఞాన సమితి

పై సమితి సంస్కృతి సప్తాహ సందర్భమున దినివారం 10-వ తేదీ ఉత్సవాలు సాయంత్రం 5 గం. లకు సభర్న మెంటు ఆర్ట్స్ కాలేజిలో హెచ్. ఎం. రెడ్డిగారి అధ్యక్షతను జరగనున్నవి. డా॥ మాదేయుంపా గారు గారు ఈ పన్యాసిస్తారు. దేశీయ వైద్యకళాశాల, ఎతిరాజ్ స్త్రీలకళాశాలవారు ఏకాంకికలను ప్రదర్శిస్తారు. ఆంధ్ర భాషానందసంఘంవారి సినోద కాలక్షేపం, శ్రీమతి గిరిజభిరతి నాట్యంజరగనున్నది.

7వ నెంబర్ హైస్కూలు ప్రాంతంలో 11½ అం. నాడు కురిసింది గాని నగర కాలువలో నీటి మట్టం 30 అం. ఎక్కలేదు.






# 'భీమా వ్యాపారాన్ని వెంటనే ప్రభుత్వం జాతీయం చేయాలి'

## ఆంధ్రదేశ భీమాఏజెంట్ల ద్వాదశవార్షికమహాసభ: అధ్యక్షుడు చెరుకువాడ నరసింహంగారి ప్రసంగం

విజయవాడ, నవంబరు 8. భీమా వ్యాపారంవల్ల జనసామాన్యం గూడా పన్ను లాభం పొందునెల గాలంటే, యీ వ్యాపారాన్ని వెంటనే జాతీయం చేయడానికి ప్రభుత్వం పూనుకోవాలి అని ఆంధ్ర దేశ భీమా ఏజెంట్ల ద్వాదశ వార్షిక మహా సభకు అధ్యక్షత వహించిన చెరుకువాడ నరసింహం పంతులు గారు సూచించారు.

ఈ మహాసభ, యీ 4వ తేదీన విజయవాడలో జరిగినది. రాజారంగయప్పా రాయచుందూరు వెంకటరెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ యం. రాఘవాచార్యులు గారు మహాసభను ప్రారంభించారు. ఆహ్వాన సంఘాధ్యక్షులు విద్వాన్ కర్రి సత్యనారాయణ శాస్త్రి గారు మహాసభకు వచ్చిన ప్రతినిధులకు స్వాగతం చెబుతూ, యీ మహాసభ యేర్పాటు చేయుటలో కార్యభారం యావత్తు పైన వేసుకొని నిర్వహించిన కనకరాజు పంతులు, రామబ్రహ్మం గార్లకు కృతజ్ఞతా తెలిపారు.

సుప్రసిద్ధులు తమ స్వాగతోపన్యాసంలో భీమా ఏజెంట్లనూ, వీరు పర్కర్లను ఎదుర్కొంటున్న యిబ్బందులను సమీక్షించి, కంపెనీలకు, ఏజెంట్లకు సామరస్యం అవసరమని, ఏజెంట్లకు ఫీల్డు వర్కర్లకు ఏకనుత్యం అవసరమని అన్నారు. మధ్యతరగతి ప్రజలు బాగా నలిగి పోవడంవల్ల నే భీమా వ్యాపారం క్షీణించి పోతోందని, యీ వ్యాపారాన్ని అభివృద్ధి చేయడానికి, కంపెనీలు ప్రభుత్వం పూనుకొని కృషి చేయాలని అన్నారు.

"జీవిత భీమా అందరికీ అన్ని విధాలా అందుబాటులో ఉండేట్లు చూడాలి. లేకుంటే జీవిత భీమా వ్యాపారం కష్టసాధ్యము. అగ్ని, ప్రమాద భీమా వ్యాపారాలలో గూడా అనేక చిక్కులున్నాయి భీమా వ్యాపారం నడిపించే ఏజెంట్లు, కొద్దిమందే ఉండాలి. వారికి మంచి శిక్షణ ఉండాలి. ప్రతి కంపెనీలోనున్నూ ఏజెంట్ల తరపున కనీసం యిద్దరు డైరెక్టర్లయినా ఉండాలి" అని సుప్రసిద్ధులు సూచించారు.

పిమ్మట యం. రాఘవాచార్యులు గారు మహాసభను ప్రారంభిస్తూ దేశం స్వాతంత్ర్యం పొందిన తరువాతి భీమా వ్యాపారంయెడ ప్రభుత్వం కన్నెర్రజేస్తున్న శ్రద్ధ ప్రశంసనీయమని అన్నారు. భీమా వ్యాపారాన్ని జాతీయం చేయకుండా ఉండడం మంచిదని భావిస్తు ఆచార్యులగారిలా అన్నారు: "భీమా సంస్థలను జాతీయం చేయడమా లేదా అన్న సమస్యను అదృష్టవశాత్తు ప్రభుత్వం యిప్పుడు నిరమించుకొన్నది. భీమాద్రవ్యాన్ని యథేచ్ఛగా ప్రభుత్వ ప్రణాళికలకు ఖర్చుపెట్టడం వల్ల పాలసీదార్లకు విపత్తుకలిగే అవకాశాలు సన్నగిల్లడం శుభారంభం 25 యేండ్లవరకూ జాతీయం చేయమని ప్రభుత్వం హామీయిస్తే భీమా కంపెనీలు వాటివాటి ప్రత్యేకతలు నిలబెట్టుకుంటూ పనిచేస్తవి. ఈ సందర్భంలో యీ సభవారు, కంపెనీల వైఖరిని బలపరుస్తూ తీర్మానించాలి." దేశంలో నిర్బంధ భీమావిధానాన్ని ప్రవేశపెట్టాలని నూచిస్తూ, ప్రభుత్వ సేవకులు మాత్రమే గాదు. ప్రభుత్వంతో సంబంధంలేని వివిధసంస్థల యజమానులు గూడా నిర్బంధభీమా విధానాన్ని అమలుజరపాలనిఅన్నారు.

భీమా ప్రతినిధుల కర్తవ్యం గురించి చెబుతూ కంపెనీయిచ్చే అన్నిరకాల పాలసీల ప్రత్యేకతను వచ్చిచెప్పి, వారికి అవసరమైన పాలసీలు తీసుకొనేట్లు ప్రోత్సహించాలనిఅన్నారు. భీమాకంపెనీలకు ఏజెంట్లకు ఉండవలసిన సంబంధబాంధవ్యాలను గురించి యీలా చెప్పారు. భీమాప్రతినిధులు కంపెనీలు మారుతూ ఉండడం, కంపెనీల మంచి చెడ్డల విషయంలో కృత్రిమ అభిప్రాయాలను కలిగిఉండడం, ఒక్కొక్కప్పుడు సంభవిస్తుంది. ఇట్టిది లేకుండా ఉండడం అవసరం. కంపెనీలు గూడా తమ ప్రతినిధులవద్ద నుండి వ్యాపారం సేకరించుకొని, ఆ పిమ్మట అతనిని మరచిపోవడమూ తగదు. భీమా వ్యాపారంలోకి ఉత్తమశ్రేణికి చెందిన యువకులు ప్రవేశించాలంటే, అంగుకు తగిన పరిస్థితులు కల్పించాలి."

అధ్యక్షులు నరసింహంపంతులుగారు తమ ఉపన్యాసంలో యిలా చెప్పారు: "భీమావ్యాపారంలాభి సులుజనసామాన్యంలో పీరికి వారికి అనకుండా ప్రతి ఒక్కరికి లభించేట్లు చేయగలంటే, అట్టి పనిని ప్రభుత్వం పూనుకొని, భీమా వ్యాపారమును స్వాధీనము చేసుకొని తమ నిర్వహించవలెను. కాబట్టి యీ అభియోగానికు ప్రభుత్వం భీమా వ్యాపారాన్ని వెంటనే జాతీయం చేయాలి.

భీమా సదస్సునకు ప్రభుత్వమువారు పెట్టిన సెక్షన్ 44 సెక్షన్ 1 ఓ ఏ పరిధి వ్యాఖ్యాన్ని రద్దుచేయవలసి యున్నది. అదేకంపెనీలలో గల అనోన్యసంబంధం కారణ భృత్యుడ్డ భీమా వ్యాపారాభివృద్ధికి భంగకరం కనక యీ సెక్షనును రద్దు విడిపించాలి.

ఏజెంటు రెన్యూయల్ కమీషన్ వారసులకు యిచ్చే సందర్భంలో వారసుల పేర్లను వరుసక్రమంలో నిర్ణయింపవలసియున్నది. ఇట్టిపనికి ప్రభుత్వం పూనుకోవాలి. భీమావల్లా పైతాను బ్రతికియున్న కాలంలో చెల్లించబడిన మొదటి సంవత్సరపు ప్రీమియము, వాయిదాలు పోను, ఏజంటు చనిపోయినతర్వాతికాలంలో చెల్లించబడిన మొదటి సంవత్సరపు ప్రీమియము వాయిదాలు చెల్లింపబడితే అట్టి ప్రీమియంపై మొదటి సంవత్సరపు కమీషన్ చనిపోయిన ఏజంటు వారసులకివ్వవలెను."

## కర్ణాటక రాష్ట్రం: స్వామీజీ సూచన

బళ్లారి, నవంబరు 8: నాగ్య పైనంతే త్వరలో కర్ణాటక రాష్ట్రమును సాధించవెయని ప్రమాణం తీసుకొన్న వారికే వచ్చే ఎన్నికలలో ఓట్లు యివ్వరాదని, స్వామి సీతారాం కన్నడీలకు విజ్ఞప్తిచేస్తూ పెద్దొక ప్రకటన చేశారు. కేంద్ర ప్రభుత్వం కన్నడుల అభీప్సితాన్ని నెరవేర్చుటకు అంగీకరించకపోతే కన్నడ శాసన సభా సభ్యులే కర్ణాటక రాష్ట్రం యేర్పాటైనట్లు ప్రకటించి, కన్నడుల పేరుతో పరిపాలన నిర్వహించాలని సూడా స్వామీజీ సూచించారు.

కన్నడరాష్ట్ర నిర్మాణం విషయంలో కల సాధక బాధకాలను తెలుపుతూ ప్రకటనలో పేర్కొన్న నీరదట, స్వామీజీ, కన్నడులు, గ్రామా గ్రామానికి యింటింటికి కార్యకర్తల జట్లను పంపి, ప్రజలకు సూటిగా సంక్రమించు హక్కులను అధికారాలను తెలియజేపాలని అన్నారు.

ఒక రాష్ట్రానికి మరొక రాష్ట్రానికి ఉత్తర ప్రత్యుత్తరాలు హిందీలోనే ఉండాలని తప్పనిసరియైన పరిస్థితిలో, అదైనా ఒక సంవత్సరం వరకు మాత్రము, ఇంగ్లీషు వాడవచ్చునని, స్వామి సీతారాం సూచించారు.

స్వామీజీ పి. టి. ఐ. విలేఖరితో సంభాషిస్తూ, ఆంధ్రరాష్ట్ర నిర్మాణమును రాయలసీమ ప్రజలు హృదయపూర్వకంగా బలపరుస్తున్నారని, రాయలసీమ మహాసభ తిరుతిరి భాషా రాష్ట్ర వ్యతిరేకులు, ఆంధ్రరాష్ట్రం యెడ ప్రదర్శిస్తున్న వైఖరి తనకేమీ ఆశ్చర్యకరంగా లేదని చెప్పారు.

భాషారాష్ట్రాల నిర్మాణం పట్ల పండిత నెహ్రూ వైఖరిని గురించి స్వామీజీ యిలా అన్నారు.

"మహాత్మాగాంధీ వారసు లిద్దరిలో పండిత్ నెహ్రూ ఒకరు. ఢిల్లీలో కేంద్రీకృతమై, మంత్రి మండలిచే పరిరక్షింపబడు, మహాత్ముని ఆస్తి యీయనకు సంక్రమించింది. కాబట్టి నెహ్రూ వైఖరి నాశమీ ఆశ్చర్యకరంగా లేదు. మహాత్ముని రెండవ వారసుడు శ్రీ వినోభాజీ. జాతిజనకుని తత్త్వము, సిద్ధాంతాలు, ఆదర్శాలు వీటికి ఆయన వారసుడు. అందువల్లనే మహాత్మునికి ప్రియమైన సర్వోదయ ఆశయాన్ని భాషారాష్ట్ర నిర్మాణ సూత్రాన్ని ఆయన బలపరిచారు. పండిత నెహ్రూకు, మహాత్ముని సిద్ధాంతాలపట్ల, ఆశయాల పట్ల అమేయమైన గౌరవం ఉన్నది. ఈ వారసు లిరువురు ఒకసారి సమావేశమై, వివిధ విషయాలను చర్చించేట్లయిన, పండిట్ జీ, మహాత్ముని సిద్ధాంతాలను ఆశయాలను నెరవేర్చుటకు అంగీకరించడం నిస్సంశయం. నాముటకు నేను ఆంధ్రరాష్ట్ర నిర్మాణ బాధ్యతను యాచిస్తూ వినోబాభావే చేతుల్లో పెట్టాను."

## దేశీయ వైద్యంలో పరీక్ష

మద్రాసు, నవంబరు 8: దేశీయ వైద్యంలో ఉత్తమమైన సామర్థ్యం ఉన్నదీ లేనిదీ తెలపికొనుటకు (హెచ్. సీ ఐ.యం.) పరీక్ష 52 ఏప్రిల్‌లో జరుగబోవునని, కొన్ని యోగ్యతలుగల ఎల్. ఐ. యం. వైద్యులు మాత్రమే ఈ పరీక్షకు కూర్చొనవలసినట్లులని, పరీక్ష గుసుంబరిమానా లేకుండా ఈ నెల 20 వ తేదీలోగా జరిమానాతో ఈ నెల 27 వ తేదీలోగా పంపుకోవలెనని ప్రభుత్వ పరీక్షల కమీషనర్ కార్యదర్శి తెలుపుతున్నారు వివరములు ఈ నెల 6 వ తేదీ గెజట్‌లో ప్రచురింపబడినవి.

## జైన వైద్యసహాయ సంఘం

పైనంఘసభ్యుడైన బాలవ వైద్యాలయాన్ని మాంటుగోర్డు పయ్యిదిపాలు 1/139 గృహాంలో నవంబరు 11 వ తేదీ ఆదివారం మద్రాసు ప్రభుత్వ ఆర్థికమంత్రి జెనాబాడు గోపాలరెడ్డి గారు ఉదయం 8-30 గం. లకు ప్రారంభిస్తారు.

మద్రాసు, నవంబరు 8 : మద్రాసు రాష్ట్ర వాసి కెప్టెన్ ఆఫ్ సర్ ప్రత్యేక సమావేశం రేపు నెల 18 వ తేదీన మద్రాసు పశ్చిమ విద్యాలయ వైస్ ఛాన్సలర్ ఎ. లక్ష్మణస్వామి ముదలి గారి అధ్యక్షతన జరుగునని కార్యదర్శి వి. వెంకటరత్నంగారు తెలుపుతున్నారు.

మద్రాసు రాష్ట్ర అసిస్టెంట్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్టర్ ట్రాఫిక్ యు హో ఎత్తి మద్రాసు హైకోర్టు భవనంలో లోగల 18 వ తేదీ మధ్యాహ్నం జరుగును. మద్రాసు పబ్లిక్ ట్రాన్స్‌పోర్టర్ వి. టి. రంగస్వామి అయ్యంగారు అధ్యక్షత వహిస్తారు.

## నూనెగింజల పన్నుల కోరికలు

### కేంద్ర ఉపమంత్రి సమాధానం

న్యూఢిల్లీ, నవంబరు 8: "ప్రజల అవసరాలను తీర్చడమే ప్రభుత్వంగా ఎగుమతి దిగుమతి విధానాలు నిర్ణయింపబడుతాయి" అని భారత ప్రభుత్వ పరిశ్రమలశాఖ ఉపమంత్రి శ్రీ. ఎ. కార్తార్కర్ నేడు ఇన్నిసాయింత్రం సెంట్రల్ హాలులో జరిగిన నూనెగింజల నూనెల, నూనెగింజల వర్తకుల సంఘపు సమావేశ వార్షికోత్సవంలో మాట్లాడుతూ చెప్పారు.

సంఘాధ్యక్షులు మద్దా సుందరవరదరాజులు గారు స్వాగతమిస్తూ పూర్తిగా వేరుశెనగను, వేరుశెనగ నూనెను నిషేధించినందున వ్యాపారం దెబ్బతిన్నదనీ, తర్వాత జరిగిన ఆందోళనవల్ల ప్రభుత్వ విధానం మార్చుకున్నారనీ, మూడు నెలల ముందుగా ఇవ్వబోయే కోటాలు తెలియచెయ్యాలని అన్నారు. వనస్పతిపై కంట్రోలు రద్దు చెయ్యాలన్నారు. వేరుశెనగ వ్యాపారం జరగడానికి బొంబాయిలోవలె ఆర్డినెన్సు ఇవ్వవలెనన్నారు.

కార్మార్కర్ గారు విజ్ఞప్తికి సమాధానంగా ఎగుమతులు కొంత తగ్గినమాట నిజమునీ, దేశపంపిణీ, పరిస్థితులను గమనించి దిగుమతులు పెంచబడినవనీ అన్నారు. గత రెండేళ్లలో రు 200 కోట్ల దాకా డబ్బు తగిలిందనీ, అందువల్ల దిగుమతులపై కొంత కంట్రోలు పెట్టవలసి వచ్చిందనీ అన్నారు. మన ఎగుమతులను దిగుమతులను సరిపుచ్చడానికి నిజమైన మిగులు నే ఎగుమతి చెయవలసి ఉంటుందన్నారు. రతీలాల్ గాంధీగారు ప్రభుత్వానికి పూర్తి సహకారం ఇవ్వాలన్నారు.

హౌస్. సీతారాంగారి వందనాలతో సభ ముగిసింది.

## ఎలెక్ట్రిక్ లిఫ్టు అప్పనిరాకరణ

మదరాసు, నవంబరు 7: కార్పొరేషన్ కుయుఆస్పత్రిలో లిఫ్టు అమర్చుటకు గాను రు 30 వేల రూపాయలు అప్పుకోరుతూ కార్పొరేషన్ దరఖాస్తు మీద 1952/53 బడ్జెటులో కూడా చెల్చుటకు వీలుకాదని ప్రభుత్వంవారు కార్పొరేషనకు తెలియజేశారు.

## త్యాగరాయ కళాశాల హిందీ సంఘం

త్యాగరాయ కళాశాలలో హిందీ సంఘాన్ని మోటూరి సత్యనారాయణ గారు 6 వ తేదీ సాయంత్రం కళాశాల భవనంలో ప్రారంభించారు. విద్యార్థి సంఘ అధ్యక్షులు బాలకృష్ణన్ గారు అధ్యక్షత వహించారు. హిందీ ప్రతి వారు నేర్చుకోవలసిన అవసరాన్ని ప్రారంభకులు చెప్పారు. ఎస్. ఆర్. శాస్త్రిగారు విద్యార్థులు హిందీ విద్యా జ్ఞానం బాగా అలవరచుకోవాలన్నారు. అభినందనలతో సభముగిసింది.

## లెజిస్లేచర్ కార్యదర్శి

మదరాసు, నవంబరు 8: సబ్ జడ్జి శ్రీ యస్. గణపతిపిళ్లగారిని రిటైరు అయిన శ్రీ డి. కె. వి. రాఘవవర్మ గారిస్థానే మదరాసు లెజిస్లేచరు కార్యదర్శిగ నియమించినట్లు తెలుస్తోంది.

## శెట్టి బలిజలు కాంగ్రెస్‌నే బలపరుస్తారు

మదరాసు, నవంబరు 8: రంగూన్‌లోని వర్తక ప్రముఖుడు, శెట్టి బలిజల నాయకుడు శ్రీ గుత్తల సూర్యనారాయణగారు ఈ నెల 5 వ తేదీన ఆరోగ్యమంత్రి శ్రీ కళా వెంకటరావు గారికి లేఖ వ్రాస్తూ ఎన్నికల్లో కాంగ్రెసునూ ముఖ్యంగా శ్రీ వెంకటరావుగారి అభ్యర్థిత్వాన్ని బలపరచుటకు సిద్ధంగా వున్నట్లు తెలియబర్చారు.

ఎన్నికల సందర్భమున డిసెంబరు మొదటి వారంలో తాను స్వదేశానికి రాదలచినట్లు అవసరమని తోచిన తన పేరును సహకారంగ తెలియబర్చవలసిందనీ, శెట్టిబలిజ యువజనులు శ్రీరాయన శ్రీరామమూర్తి, కావూరి పట్టాభిరామయ్యగారు కాంగ్రెసును బలపరుస్తున్నట్లు ఆంధ్రపత్రికలో చూచినప్పుడు చాలా ఆనందమైనదని కూడ శ్రీ సూర్యనారాయణగారు లేఖలో తెలియబర్చారు.

## పరీక్షా ఫలితాలు

మదరాసు, నవంబరు 9: 1951 సెప్టెంబరులో జరిగిన ఇంటర్ మీడియట్ పరీక్షా ఫలితాలు నవంబరు 10 తేదీ 2 గంటలకు విశ్వవిద్యాలయంవద్దను స్థానిక పత్రికలలో నవంబరు 11 వ ప్రకటించెదరని మదరాసు విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు వ్రాస్తూవున్నారు.

## రాకపోకలు

మదరాసు, నవంబరు 8: శ్రీ డి. వి కర్మార్కర్ లెంగుపూడు వస్తారు.

వాణిజ్యమంత్రివర్గ కార్యదర్శి శ్రీ ఎస్. ఎ. సంబ్రమానియన్ గారు బొంబాయి వెళ్లారు.

శ్రీ కె. ఆర్. శ్రీనివాసన్ గారు బొంబాయి వెళ్లారు.

మదరాసు, నవంబరు 9 శ్రీ ఎ. నిట్టి వ్యవసాయ సంబంధిన్న రాత్రి ఢిల్లీనుంచి తిరిగివచ్చారు.

ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డిగారు రేపుగారు ఆరోగ్యమంత్రి శ్రీ కళా వెంకటరావుగారు లేవలికి వస్తారు.

## "హితవాది" వారపత్రిక

ఏలూరు, నవంబరు 8. పశ్చిమ గోదావరి జిల్లాకాంగ్రెస్ సభ్యులైన, ఇందూరి సత్యనారాయణ రావు గారు "హితవాది" అను తెలుగు వారపత్రికకు ప్రచురణ కర్తలుగాను, సంపాదకులుగాను, జిల్లాకలెక్టరుగారి ఎదుట యీ 6 వ తేదీన డిక్లరేషన్ పొందారు.

# ఎయిడెడ్ స్కూళ్ల ఉపాధ్యాయులకు చంద్రమౌళిగారి హామీ

## మేనేజర్లు ఇవ్వవలసిన రు 3 ల సమస్యను త్వరలో పరిష్కరించనున్నట్లు ప్రకటన

నెల్లూరు, నవంబరు 6: "ఉపాధ్యాయులకు మేనేజర్లకు సంబంధాలు పెట్టవలసే కనుక ప్రభుత్వానికి లేదు. కనుక వారంతా మీ మేనేజర్లు అన్యాయం చేస్తున్నారని కొందరు ఉపాధ్యాయులు గొడవపెట్టారు. కేవలం మేనేజరు ఉపాధ్యాయులు 3 ఇవ్వాలనే పరిశీలనా నిపరీతి పరిణామాలు కలుగుతున్నాయి. ఏమైనా వచ్చే నెల 2

## పెండరు నోటీసు

గుంటూరు జిల్లా తనాలి తాలూకా చినపరిమి అగ్రహారము, గ్రామ పంచాయతీ బోర్డు ఆఫీసుకు 12 కుర్చీలు, డ్రాయరు 8 న్ను, 2 శెంపీలు, 1 గీసిన (కర్రగో) తిరగాడు [illegible] 15—11—51 తేదిన చినపరిమి అగ్రహారము పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుగారికి సీలు వేసిన కవరులో పెట్టుకొనవలెను.

ఆదుసు కోటిరెడ్డి,
ప్రెసిడెంటు, చినపరిమి పంచాయతీబోర్డు.
7-11-51 చినపరిమి అగ్రహారము.

## ప్రకటన

ఇందుమూలముగ ఎల్లరకును తెలియజేయునది ఏమనగా, నా పిత్రార్జితమై, నా స్వార్జితమై, నా ప్యాక్టీసు అనుభవములో వుంటున్న తినుకు తాలూకా ముక్కొమలలో వున్న ఇల్లు, ఘాములు, బంపవల్లి, కొత్తపల్లి, కూపవల్లి, మల్లేశ్వరం, గంటి వద్ద పెద్దపూడిలో వున్న ఘాములు, నా అమాయకుడైన కుమారుడు వెంకటేశ్వర్లు ఇతర దుర్బోధనలకు లోనై అన్యాక్రాంతము చెయ్యవలె నని తిలబెట్టి యున్నట్లు తెలియుచున్నది. అట్లు ఎవ్వరు గాని వీటిని విక్రయము పొందిన గాని తాకట్టు పొందిన గాని ప్రామిశరీ నోట్లు వ్రాయించుకొన్నను, నాకు రావలసిన బాకీలు గాని ముక్తాలు గాని వసూలు ఇచ్చినను ఎంతమాత్రము చెల్లవు సేరవు.

కూడవల్లి ఆంజనేయులు.
25-10-51. ముక్కొమల.

## గుత్తి పంచాయతి బోర్డు ఆఫీసు

## పెండరు నోటీసు

ఇందుమూలమున తెలియపరచునదేమనగ, 1951-వ సం॥ నవంబరు నెల 20-వ తేది సాయంత్రము 5 గంటల లోపుగా, పశువులకు పంచత్సరమునకు (1952-1953) కావలసిన మేపు (తెల్ల జొన్న చొప్ప, కొజ్జి పొట్టు, శెనగ కాయల పొట్టు, వరిగడ్డి) సప్లయి చేయుటకు గుత్తి పంచాయతి బోర్డు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారికి సీలువేయబడిన కెండరులు అందచేయవలయును. ఇతర వివరములకు ఆఫీసు పని చేయు కాలములో తెలుసుకోవలయును. టెండరు ఫారంపువారు రు 10/- లు డిపాజిట్టు కట్టవలయును.
7-11-51. ఎగ్జిక్యూటివు ఆఫీసరు.


**వింకోలా**

తీవ్రమైన జ్వరాది తరువాతను, శస్త్రచికిత్యయందును, రక్తహీనతయందును, ప్రసవమైన తరువాతను, పసిబిడ్డ ఆహారము లేక పాలుతక్కువ కలుగు కొరతయందును, పెదవులకు ఎక్కువ అలసట కలిగినప్పుడును—తిరిగి యౌవ్వనప్రకారముగా ఆరోగ్యము కలిగించును.

**కుష్ఠు * బొల్లి**

వగైరా చేహామచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు, గ్యారంటీ చికిత్స. క్యాటలాగుతో చితం. జి. వి. రెడ్డి అండ్ కో, (రిజిస్టర్డు) "భాస్కరాశ్రమము" గోపాలపురం, తూ. గోదావరి.


## నెహ్రూతో మైసూరు ముఖ్యమంత్రి చర్చ

న్యూఢిల్లీ, నవంబరు 8: మైసూరు ముఖ్యమంత్రి కె. వి. రెడ్డిగారు ఇవాళ మళ్లీ ప్రధాని నెహ్రూతోనూ, సంస్థానాల మంత్రి శ్రీ గోపాలస్వామి అయ్యంగారితోనూ కలుసుకొని యల్. యస్. రాజు కేసు విషయమై అన్యథుని అజెశాన్ని గురించి సంప్రతింపులు జరిపారు.

రాజ్యాంగ చట్టంలోని 371 నిబంధనను మైసూరు విషయంలో అవధుంపుడేయకుండా మినహాయించ వలెనని రెడ్డిగారు కేంద్ర ప్రభుత్వానికి నివేదించుకొన్నట్లు తెలుస్తున్నది. అన్యథుని ఆదేశం ఉపసంహరణ జరగవలెనని కూడా ఆయన కోరారట. ఇండియా ప్రభుత్వం వారు చాలా సావధానంగా పరిశీలించిన మీదటే ఈ ఆదేశం జారీ అయిందనీ, యీ కేసును మరికేదైనా బయటి కోర్టుకు మార్చించడానికి ఆదిలో చేసిన ఇతర ప్రయత్నాలన్నీ విఫలమైనందువల్ల నే వారిదర్శకు దిగవలసి వచ్చిందనీ, అందువేత ఈ ఆదేశం ఉపసంహరించు కోవడానికి ఆస్టే అంత అవకాశం కనబడదనీ ఇక్కడి అభిజ్ఞ వర్గాలవారు అభిప్రాయపడుతున్నారు.

రెడ్డిగారు ప్రధానినీ, సంస్థానాల మంత్రినీ తిరిగి రేపు కలుసుకో బోతున్నారు.

## నెహ్రూకు గోపాలన్ తంతి

హైదరాబాదు, నవంబరు 8: తిరువాంకూరు కొచ్చిన్ సంస్థానంలోనిన్నటిదినం 21 మంది యునైటెడ్ ఫ్రంటు కార్యకర్తలను అరెస్టు చేయుటను నిరసిస్తూ తాను ప్రధాని నెహ్రూకు తంతి పంపినట్లు ఎ. కె. గోపాలన్ గారు ఇవాళ చెప్పారు. నామినేషన్ కాగితాలు కూడా అంగీకరించిన ముగ్గురు అభ్యర్థులున్ను (ముఖ్యమంత్రిని ఎదిరిస్తున్న వ్యక్తితోసహా) వారితోపాటు అరెస్టయినట్లు అతనన్నాడు. ఎన్నికలను నిష్పక్షపాతంగానూ, న్యాయంగానూ, స్వేచ్ఛగానూ జరిపించవలెనే గనుక కేంద్రప్రభుత్వంవారు గట్టిగా కోరుతున్నట్టయితే వారు ఇటువంటి రాజకీయ అరెస్టులను ఆపడానికి తక్షణ చర్యలు తీసుకోవాలి—అని గోపాలన్ గారు హెచ్చరించారు.

## హైద్రాబాదులో గోపాలన్ ప్రసంగం

హైదరాబాదు, నవంబరు 8: ప్రభుత్వం నుంచి ముందుగా అనుమతి తీసుకోకుండానే తాను రేపటిగోజున ఒక బహిరంగ సభలో ఉపన్యసింపబోతున్నట్లు గోపాలన్ గారు ఇవాళ పత్రికా ప్రతినిధుల గోష్ఠిలో చెప్పారు. అనుమతికోసమై ఇదివరలో రెండు పర్యాయాలు అర్జీలు పెట్టుకొన్నప్పటికి ప్రభుత్వంవారు కచ్చితంగా నిరాకరించారు.

## హరిజనోద్ధారక సంఘం

పుల్లారెడ్డిపురం ఆంధ్ర హరిజనోద్ధారకసంఘ సమావేశం యీ 4-వ తేదీన యం. ఎస్. శేషయ్యగారి అధ్యక్షతన జరిగినది. నూతనసంవత్సరమునకు, డా॥ కె. వి. స్వామిగారిని అధ్యక్షులుగను, పి. సి. వెంకటయ్యగారిని ఉపాధ్యక్షులుగను, జి. పొన్నుస్వామిగారిని ప్రధాన కార్యదర్శిగను టి. నాగయ్యగారిని సహాయ కార్యదర్శిగను, జి. వెంకయ్యగారిని కోశాధికారిగను మరి 5 గురిని సభ్యులను, కార్యవర్గమునకు ఎన్నుకొన్నారు.

# రిటర్నింగ్ ఆఫీసర్లు

## మద్రాసు ప్రభుత్వ నియామకాలు

మద్రాసు, నవంబరు 8: జరుగనున్న జనరల్ ఎన్నికలకు ఆయా పార్లమెంటరీ అసెంబ్లీ నియోజకవర్గాలకు ఈ క్రింద వారిని రిటర్నింగ్ ఆఫీసర్లుగా ప్రభుత్వంవారు నియమించారు.

### పార్లమెంటు స్థానాలు

రిటర్నింగ్ ఆఫీసరు: నియోజకవర్గాలు.

శ్రీకాకుళం కలెక్టరు: 1. పాతపట్నం 2. శ్రీకాకుళం 3 పార్వతీపురం.

విశాఖపట్నం కలెక్టరు: 4 విజయనగరం 5. విశాఖపట్నం (2).

తూర్పు గోదావరి కలెక్టరు: 6. కాకినాడ 7. రాజమండ్రి (2).

పశ్చిమ గోదావరి కలెక్టరు: 8 ఏలూరు (2)

కృష్ణా కలెక్టరు: 9. మచిలీపట్నం 10. గుడివాడ 11. విజయవాడ.

గుంటూరు కలెక్టరు: 12 తెనాలి 13. గుంటూరు 14. వరపాలావుపేట.

నెల్లూరు కలెక్టరు: 15. ఒంగోలు (2) 16 నెల్లూరు.

కర్నూలు కలెక్టరు: 17 నంద్యాల.

బళ్ళారి కలెక్టరు: 18. కర్నూలు 19. బళ్ళారి.

అనంతపురం కలెక్టరు: 20. అనంతపురం 21 పెనుగొండ.

కడప కలెక్టరు: 22. కడప.

చిత్తూరు కలెక్టరు: 23. చిత్తూరు (2) 24. తిరుపతి.

మదరాసు కార్పొరేషన్ కమిషనర్: 25. మదరాసు.

### అసెంబ్లీ స్థానాలు

రిటర్నింగ్ ఆఫీసర్ పార్వతీపురం: సాలూరు, పార్వతీపురం, బొబ్బిలి, పార్వతీపురం.

శ్రీకాకుళం కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు: శ్రీకాకుళం, (2), హుంజరం, పాలకొండ, నరసన్నపేట.

రిటర్నింగ్ డివిజనల్ ఆఫీసరు, టెక్కలి: పాతపట్నం (2), టెక్కలి, సోంపేట, ఇచ్ఛాపురం.

ఆర్. డి. ఒ. విజయనగరం: విజయనగరం (2) భీమునిపట్నం, అలమంద, శృంగవరపుకోట.

విశాఖపట్నం కలెక్టర్ పర్సనల్ అసిస్టెంటు: చోడవరం, మాడుగుల, విశాఖపట్నం, పరవాడ.

ఆర్. డి. ఒ. నర్సీపట్నం: అనకాపల్లి, యలమంచిలి, పాయకరావుపేట, గొలుగొండ (2).

ఆర్. డి. ఒ. రాజమండ్రి: భద్రాచలం (2) బూరుగుపూడి, రాజమండ్రి, పామర్రు.

ఆర్. డి. ఒ. పెద్దాపురం: తుని, పిఠాపురం, పెద్దాపురం.

ఆర్. డి. ఒ. కాకినాడ: కాకినాడ (2) రామచంద్రపురం, అనపర్తి.

ఆర్. డి. ఒ. అమలాపురం: అమలాపురం (2), రాజోలు (2).

ఆర్. డి. ఒ. ఏలూరు: చింతలపూడి, ఏలూరు.

ఆ. డి. ఒ. భీమవరం: తాడేపల్లిగూడెం, ఆలంపురం, ఉండి, భీమవరం.

ఆర్. డి. ఒ. నర్సాపురం: నర్సాపురం (2), తణుకు, పెనుగొండ, కొవ్వూరు (2).

ఆర్. డి. ఒ. విజయవాడ: జగ్గయ్యపేట, విజయవాడ, కంచికచర్ల, తిరువూరు.

ఆర్. డి. ఒ. నందిగామ: నందిగామ.

ఆర్. డి. ఒ. గుడివాడ: గుడివాడ (2) నూజివీడు.

ఆర్. డి. ఒ. బందరు: బందరు (2) బందరు.

ఆర్. డి. ఒ. నర్సారావుపేట: నరసారావుపేట, చిలకలూరిపేట.

ఆర్. డి. ఒ. గుంటూరు: బెల్లంకొండ, పల్నాడు, నర్సారావుపేట, చిలకలూరిపేట.

ఆర్. డి. ఒ. తెనాలి: గుర్జిరాల, తెనాలి, అమృతలూరు, రేపల్లె

ఆర్. డి. ఒ. ఒంగోలు: బాపట్ల, పొన్నూరు, చీరాల, ఒంగోలు (2).

ఆర్. డి. ఒ. గూడూరు: గూడూరు, వంకటగిరి, రాపూరు, నెల్లూరు (2).

ఆర్. డి. ఒ. కావలి: కోవూరు, ఆత్మకూరు, కావలి, ఉదయగిరి.

ఆర్. డి. ఒ. కందుకూరు: కనిగిరి, కందుకూరు (2) దర్శి.

ఆర్. డి. ఒ. నంద్యాల: మార్కాపురం, కంభం, నంద్యాల, బోయలకుంట్ల.

ఆర్. డి. ఒ. కర్నూలు: డోన్, నందికొట్కూర్, కర్నూలు (2).

ఆర్. డి. ఒ. రాజంపేట: రాజంపేట (2) రాయచోటి, కడప.

ఆర్. డి. ఒ. జమ్మలమడుగు: బద్వేల్, పొద్దుటూరు, కమలాపురం, జమ్మలమడుగు.

ఆర్. డి. ఒ. పెనుగొండ: హిందూపూర్, పెనుగొండ, మడకశిర, కదిరి.

ఆర్. డి. ఒ. అనంతపురం: ధర్మవరం, కల్యాణదుర్గం (2) తాడిపత్రి, అనంతపురం.

ఆర్. డి. ఒ. బళ్ళారి: ఆదోని, శిరుగుప్ప, బళ్ళారి, రాయదుర్గం.

ఆర్. డి. ఒ. హాస్పేట్: హాస్పేట్ కుడ్లిగి, హర్పనహల్లి.

ఆర్. డి. ఒ. మదనపల్లి: ఘట్టు, మదనపల్లి, పుంగనూరు, పీలేరు.

పర్సనల్ అసిస్టెంటు చిత్తూరు కలెక్టరు: పలమనేర్, చిత్తూరు (2).

ఆర్. డి. ఒ. చంద్రగిరి. తిరుత్తణి (2) పుత్తూరు, కాళహస్తి, చంద్రగిరి.

పర్సనల్ అసిస్టెంటు మదరాసు కలెక్టరు: చాకలిపేట, చూళై, పెరంబూరు.

కార్పొరేషన్ కమిషనర్: హార్బర్, వెయ్యిదీపాలు (2) తిరువల్లిక్కేణి మైలాపూర్.

## లెజిస్లేటివు కవున్సిల్

మదరాసు, నవంబరు 8: ఎలెక్షన్ కమిషనర్ శ్రీ ఎన్. వెంకటేశ్వరన్ ఈ క్రింది ప్రకటన చేశారు.

మదరాసు లెజిస్లేటివు కవున్సిల్‌లోని పట్టభద్రులు, ఉపాధ్యాయులు, స్థానిక సంస్థల నియోజకవర్గాల నుండి ఎన్నికకు నామినేషనులు దాఖలు చేయుట గూర్చి విచారణలు ఎక్కువగా వస్తూవున్నాయి ఈ నియోజకవర్గముల విభిజన ఇటీవల పార్లమెంటు సమావేశంలోనే నికరం చేయబడినందున ఈ నియోజకవర్గాల తాలూకు ఓటర్ల జాబితాలు డిసెంబరు ఆఖరు భాగంలోనే తయారు కావు. కవున్సిల్ ఎన్నికలకు వుత్తర్వు నోటీలతో ఎన్నికల కార్యక్రమం దరిమిలా గాని ప్రకటించ వీలులేదు. ఈ నోటీలను నిర్ణయించి సాధ్యమైనంత త్వరలో ప్రకటిస్తారు.

## శాసనసభల్లో మద్రాస్ ఆంధ్రుల ప్రాతినిధ్యం

### ఇచ్చి తీరాలని డా॥ పట్టాభి గారి డిమాండ్

మద్రాసు, నవంబరు 8: మద్రాసు రాష్ట్ర కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం విషయంలో ఆంధ్రులకు సరిగా పూర్వ ప్రాతినిధ్యం ఇచ్చి తీరాలని డా॥ భోగరాజు పట్టాభిసీతారామయ్యగారు ఒక ప్రకటనలో తెలుపుతున్నారు.

డా॥ పట్టాభిసీతారామయ్యగారి ప్రకటన రూపంగా ఉంది—"నాయకత్రయ నివేదికను అంగీకరించి, మద్రాసుపై ఆంధ్రులు హక్కు వదులుకున్నారు. గనుక శాసనసభకు పోటీ చెయ్యడానికి నిర్ణయించే అభ్యర్థులలో ఆంధ్రులకు ప్రాతినిధ్యం ఆవశ్యకం లేదన్న అభిప్రాయంతో నేను ఏకీభవిస్తున్నాను అని చాలామంది అభ్యర్థులు నన్ను అడుగుతూ వచ్చారు. అటువంటి అభిప్రాయంతో నేను ఎన్నడూ ఏకీభవించలేను. ఏకీభవించను నాయకత్రయ నివేదిక అమలు పరచబడినా, మద్రాసును మినహాయించి ఆంధ్రరాష్ట్రాన్ని ఏర్పరచినా రాజసాలెంలో ఉన్న 30 వేల జనాభాలో 16 వేల మంది ఆంధ్రులకు ప్రాతినిధ్యం ఎల్లా ఇస్తున్నామో అల్లాగే చెన్నపట్టణ జనాభాలో 100 కి 36 మంది జనాభాగల ఆంధ్రులకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వవలసి ఉంటుంది. పరిస్థితి ఇల్లా ఉండేగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడినా, ఏర్పడకపోయినా 'ఆంధ్రులకు మద్రాసులో ప్రాతినిధ్యం ఇవ్వం హమ్మనడం' అనే కంట్లో నా వేలు పెడతాను. నా నోట్లో నీ వేలు పెట్టు' అన్న పామెతగా ఉంది.

ఆంధ్ర అభ్యర్థుల నియామకంలో తమను సంప్రదించారా అని అడిగగా ఏస్థితిలోనూ తమను సంప్రదించలేదని డా॥ పట్టాభిగారు అన్నారు.

## సర్వోదయ రోకసేవక్ పార్టీ అభ్యర్థులు

మాచేరు, నవంబరు 5: మద్రాసు రాష్ట్ర శాసనసభకు సర్వోదయ లోక సేవక్ పార్టీ తరఫున పోటీ చెయుటకు ఆయా నియోజకవర్గాలలో యీ దిగువ వారిని అభ్యర్థులుగా నిర్ణయించినట్లు, ఆ పార్టీ అధ్యక్షుడు చేతిరెడ్డి గోవిందరెడ్డిగారు తెలుపుతున్నారు.

ఉత్తర మద్రాసు గ్రాడ్యుయేట్ల నియోజకవర్గం: శ్రీ పెమ్మరాజు సుబ్బారావు.

బాపట్ల: వేమవరపు వెంకటేశ్వర్లు. పాతపట్నం: శ్రీ కృష్ణచంద్రమిశ్రా. అలంపురం: శ్రీ మాణిక్యాలరావు. తణుకు: శ్రీ ఎన్. ప్రకాశరావు. చింతలపూడి: శ్రీ శిఖామణి. తాడేపల్లి: శ్రీ బి. నారాయణరెడ్డి. ఆరూరి: శ్రీ లింగారెడ్డి.

మిగతా అభ్యర్థుల పేర్లు తిరువాతి ప్రకటింపబడును.

## బెజవాడ గోపాలరెడ్డిగారు

మద్రాసు నవంబరు 8: బెజవాడ గోపాల రెడ్డిగారు ఇవాళ ఉదయం ఎర్రగుంట్ల నుంచి మద్రాసు వచ్చారు. పాయింత్రం చెంగల్పూర్ ఎక్స్‌ప్రెస్‌లో తిరుచూర్ వెళ్లి నవంబరు 11 కు మళ్లీ మద్రాసు చేరుకుంటారు.

## కర్నూలులో మరొక కొత్త పార్టీ

### కాంగ్రెసు అభ్యర్థిత్వం లభించని అసంతృప్తిపరుల యత్నం

కర్నూలు, నవంబరు 5: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘమువారు నామోదించిన అభ్యర్థుల పేర్లను కొట్టివేయాలనే కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డువారు ఆదేశించినట్లు తెలిసినప్పటినుండీ కాంగ్రెసు అభ్యర్థిత్వం కోరకని అసంతృప్తిపరులు కొందరు కొత్త రాజకీయపార్టీని యేర్పాటు చేయ ప్రయత్నిస్తున్నారు.

ఈ మురాకు చెందిన యిద్దరికి కాంగ్రెసు టిక్కెట్లు యివ్వబడినప్పటికి, కాంగ్రెసు నుండి రాజీనామాయిచ్చి స్వతంత్రఅభ్యర్థులుగా పోటీచేయాలని, మిగతావారు వీరిపై ఒత్తిడి తెస్తున్నారు ఈయిరువురిలో ఒకరు యిదివరలో కాంగ్రెసువదలి, ప్రజాపార్టీలో చేరి, మళ్ళీ కాంగ్రెసులో చేరారు. ఇప్పుడు మళ్ళీ కాంగ్రెసు నుంచి రాజీనామా యిచ్చిన ప్రజల అపార్థము తీయదురని, కనుక కాంగ్రెసుకు రాజీనామా యివ్వనని యీయన అంటున్నారు. కాంగ్రెసుకు రాజీనామాయిచ్చి స్వతంత్ర అభ్యర్థిగా నిలువబడిన యెడల "నీకు పోలీసు ప్రజాపార్టీ పోటీయే గాక, మేముసూడా పోటీపెట్టి నిన్ను తప్పక ఓడిస్తాము." అని వీరు బెదిరిస్తున్నారు. వీరు నిన్న మొన్న సమావేశమై తత్ఫలితర్జన జరిపి యేతీర్మానము చేయలేదు. మళ్ళీ రెండుమూడు రోజులలో సమావేశం కానున్నట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

## అభ్యర్థిత్వం నిరాకరింపబడిన కాంగ్రెసువారి ఆలోచన

గుంటూరు, నవంబరు 5: ఆయా నియోజకవర్గాలలో కాంగ్రెసు అభ్యర్థిత్వం నిరాకరింపబడిన కాంగ్రెసువారు కొద్దిరోజులలో యిచట సమావేశమై స్వతంత్ర అభ్యర్థులుగా ఎన్నికలలో పోటీచేసే విషయం ఆలోచించనున్నట్లు తెలుస్తున్నది. (స్వ. వి.)

## రాజోలు నియోజకవర్గమునకు సోషలిష్టు అభ్యర్థి

రాజోలు, నవంబరు 8: ఈ నియోజకవర్గ సోషలిష్టుకమిటీ నిన్న మధ్యాహ్నం మోరిశ్రీసుందరం సత్యనారాయణమూర్తిగారి యింట సమావేశమై రాష్ట్ర శాసనసభ జనరల్ స్థానానికి శ్రీ పెమ్మత్సు సీతారామచంద్రరాజుగార్ని తమ పార్టీ అభ్యర్థిగా నిర్ణయించారు.

రిజర్వు సీటుకు పోషలిష్టు అభ్యర్థిగా శ్రీ పాకా సత్యంగార్ని నియమించినట్లు 'ఆంధ్రపత్రిక' పాఠకులకు విదితమే. (స్వ. వి.)

## సోషలిస్టుపార్టీ ప్రచార సభపై దౌర్జన్యం

కాకినాడ, నవంబరు 5: కాకినాడ నియోజకవర్గంనుంచి మద్రాసు శాసనసభకుపోటీచేస్తున్న సోషలిస్టుపార్టీ అభ్యర్థి పి. రామమోహనరావుగారు, నిన్నటి దినం ఎన్నికల ప్రచారం సందర్భంలో కొజలూరి గ్రామంలో సభలో ఉపన్యసిస్తుండగా కొందరు దౌర్జన్యం చేసినట్లు తెలియవచ్చింది. సభ జరుగకుండా అల్లరిచేయడమేగాక, సోషలిస్టుపార్టీ వారిద్దరిని, కారు క్లీనరును కొట్టి, కారుకుఉన్న జండాను, సభామంటపం వద్ద ఉన్న బెండాను లాగివేసి, శిబిరాస్తరణయంత్రాన్ని ఎత్తుకునిపోయినారట.


నేడే చూడండి
మోహన్ వారి
**సర్కార్**
తారాగణం: వీణ * అజిత్ * శశికళ * డల్లాస్ * ఉషాకిరణ్ * కుర్కూ.

— కేంద్రములు :—
9-11-51 నుండి:
విశాఖపట్టణం — పూర్ణా
విజయవాడ — మూరతి
అనంతపురం — రామకృష్ణా
10-11-51 నుండి
నెల్లూరు — వినాయక్
త్వరలో
బళారి — ముబారక్
కాకినాడ — మెజస్టిక్
గుంటూరు — సరస్వతీ
విజయనగరం — పూర్ణా
రాజమండ్రి — జయ
MATA. పూర్ణా రిలీజ్.



ఓం. హనుమత్సమేత
**శ్రీ రామకోటి భద్రాచల యాత్ర**
హరికథలు, భజనలు. పురాణములు.
రాజమండ్రి రామకోటి సమాజమువారి 5 వ భద్రాచల యాత్రకు రామకోటితో గోదావరినిదివయ్యి స్పెషల్ లాంచిలలో ఆనందమైన ప్రయాణము.
రాజమండ్రి శ్రీ ఉమామార్కండేయస్వామివారి ఆలయము రేవునుండి ప్రయాణం 9-12-51 వు. No. 8-35 నిలకు.
తిరిగి రాజమండ్రి చేరుతేదీ 16-12-51.

ప్రయాణములో యిసుకతిన్నెలు వయిన పెంటులు, ఎలెక్ట్రిక్ లయిట్లు ఏర్పాటు చేయబడును. వంటలు బ్రాహ్మణులచే చేయించబడును. మకాములలో ప్రతినిత్యము పుదయము పురాణము రాత్రి హరికథలు జరుగుచుండును. యిటువంటి కాలక్షేపములతో ఎటువంటి కాపట్యయము లేకుండా ప్రతినిమిషము హరినామ కాలక్షేపముతో మనము యేయాత్ర చేసివుండము. యివ్వటికి 5 సంవత్సరములనుండి మా సమాజముతో చాలదూర గ్రామములనుండి వచ్చుచున్న స్త్రీ, పురుషులు సుమారు 600 మంది యాత్రికులతో మా యాత్ర దిగ్విజయముగా పూర్తి చేసుకొనుచున్నాము. కావున యిటువంటి అవకాశము సంవత్సరమునకు వక్కసారి మాత్రమే మనకు లభించును. హరికథల పాటల్ల వాద్యవ్యులు, జాతీయ కథాకేసరి సువర్ణహస్తకంకణ శ్రీ అద్దేపల్లి లక్ష్మణశాస్త్రిగారివే ప్రతిరాత్రి జరుగుచుండును. శ్రీ రామచంద్రమూర్తిని మనస్సూర్తిగా దర్శించి పూజించుటకు ముక్కోటి, శ్రీరామనవమి రోజులలో తగిన అవకాశం దొరకనందున యిప్పుడు ప్రత్యేకముగా యీ యాత్ర ఏర్పాటు చేయదలచినవారమే. మేము నిన్నయించుకొనిన టిక్కట్లు సంఖ్య పూర్తికాగానే టిక్కట్లు యివ్వబడు అవుచేయబడును.

రాజమండ్రినుండి రాకపోకలు. భోజనము. ఫలహారములు లాంటి టిక్కట్టుతో సహా మనిషి 1 కి రు. 18-9-0 పిల్లలకు రు. 9-5-0.

టికెట్లు యివ్వబడు స్థలములు :—
రాజమండ్రి, కాకినాడ, పిఠాపురం, పెద్ద. భీమవరం, విజయనగరం, గొల్లప్రోలు, తాడేపల్లిగూడెం.

దూర గ్రామములవారు పోస్టుద్వారా మా సమాజము కార్యదర్శిగారి పేర టిక్కట్లు 1 కి రు 10-0-0 పంపిచ్చి యదల టిక్కట్లు రిజర్వు చేయబడును. రామకోటి వ్రాశ్నివారు యాత్రలో పాల్గొనుటకు వీలు చిక్కనియెడల రామకోటి పుస్తకములు మా సమాజమునకు పంపించ్చియదల తగు పూజా విధానములతో శ్రీ రామచంద్రమూర్తి వారికి సమర్పణ జరుగును. ప్రయాణములో ప్రత్యేక సదుపాయములు కావలసినయదల ఉత్తరముద్వారాగాని స్వయముగాగాని తెలుసుకొనగోర్తాము సమాజములో భోజనములు తీసుకొనుటకు వీలులేనివారికి స్వయంపాకములు యివ్వబడును.

రామకోటి సమాజము, రాజమండ్రి గోదావరి వడ్డున. స్థాపితము: 1937.
కార్యదర్శి: పినిశెట్టి ఆదినారాయణరావు.



నోటీసు
మద్రాసు సిటీ సివిల్ కోర్టు
ఓ. పి. నం. 166 ఆఫ్ 1951.
పిటీషనరు: ఆర్. రంగనాథం శెట్టి.
రెస్పాండెంటు: వెంకటవీరరాఘవమ్మ
విడాకులకు దాఖలు చేయబడిన పైపిటీషను 16—11—1951 తేది 2-వ అడిషనల్ జడ్జిగారి యెదుట విచారణకు వాయిదా వేయబడినది.
పి. ముత్తుకుమారస్వామి మొదలియార్
పిటీషనర్ అడ్వకేటు,
18. లా-ఛేంబర్సు.



**ధాతువర్ధిని**
శక్తినిచ్చుమందు [illegible] నొప్పులు, బలహీనత, గుండెదడ, [illegible] ములు, నిద్రాక, అతిమూత్రం [illegible] రించి ఇంద్రియమును వృద్ధిపరచి అతి సంభోగశక్తినిచ్చును. ధరా రు. 4-12 పి. పి. రు. 0-14-0.
వైద్య దూబగుంట సుప్రఖ్యాతి
ఇండియన్ మెడిసిన్ హౌస్
బకింగ్ హాంపేట - విజయవాడ. 2.
(రామ్మోహన్ లిమిటెడ్)






చర్మ వ్యాధులన్నింటికి
కెంప్‌వారి
**అసలైన రింగ్‌వర్మ్ అయింట్‌మెంట్**

కెంప్ అండ్ కం. లిమిటెడ్
మాన్యుఫాక్చరింగ్ కెమిస్టులు
బాంబాయి - మద్రాసు
కలకత్తా - ఢిల్లీ


Edited, Printed & Published by S Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, Madras.